Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 161 Issue No : 161 | శుక్రవారం Friday | ఏప్రిల్ 10, 2026 10 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అధికారంలో ఉంటే విధ్వంసం...

# లేకపోతే బెదిరింపులు

- కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తికి మహిళల గురించి మాట్లాడే అర్హతుందా..?
- ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు
- 1.37 లక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు
- ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం
- రాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లని తప్పుడు ప్రచారం
- మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి
- సూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,వేమూరు :

"నాడు ఐదేళ్లు అధికారంలో ఉండి విధ్వంసం సృష్టించారు...అధికారం పోయాక బెదిరిస్తున్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడికి యత్నించారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక విచారణలు చేసి అందర్నీ పట్టుకొస్తానని బెదిరిస్తున్నాడు. సాక్షి పత్రికలో రాసిన రాతలు, మహిళలపై చేసిన వ్యక్తిత్వ హననం మరిచిపోయారా? రాజకీయ పార్టీ లేకపోతే జగన్ ఇంట్లో నుంచి బయటకు రాగలరా..? రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని కుట్ర చేస్తున్నారు. నాది న్యాయబద్ధ పాలన. ప్రజాస్వామ్యాన్ని కాపాడతాను. ప్రజలకు ఇబ్బందులు వస్తే నా ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాను. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగన్ రెడ్డి అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చి బెదిరించి పారిపోతాడు. ఇలాంటి నేతలు మనకు అవసరమా..? 50 మందిని పోగేసుకొచ్చి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులను అరెస్ట్ చేయడం నాకు పెద్ద కష్టం కాదు. కానీ నేను చట్ట ప్రకారమే వెళతాను. ఏ తప్పు చేయని నన్ను నోటీస్ కూడా ఇవ్వకుండా జైల్లో పెట్టాడు. ఇలాంటి నేతలను ప్రోత్సహిస్తే ఎవరికీ రక్షణ ఉండదు. భవిష్యత్ ఉండదు.





మనందరి జీవితాలు బాగుండాలంటే ఇలాంటి వ్యక్తులను మర్చిపోవాలి. ఏమారితే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది."అని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు.

2 పేజీలో..

## లెబనాన్‌పై మరోసారి ఇజ్రాయిల్ దాడులు..



### • ఏడుగురు మృతి

దుబాయ్/బీరుట్ : లెబనాన్‌పై గురువారం కూడా ఇజ్రాయిల్ దాడులు చేపట్టింది. అబ్బాసియే పట్టణంపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో సుమారు ఏడుగురు మరణించారని, మరికొంతమంది గాయపడ్డారని మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ దాడుల్లో హెజ్బుల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్ ఖాసేం మేనల్లుడిని హతమార్చినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది.

నదీ మార్గాలపై సైతం దాడులు చేపట్టినట్లు పేర్కొంది. బుధవారం అర్ధరాత్రి, గురువారం తెల్లవారుజామున లెబనాన్ రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపై దాడి చేసినట్లు లెబనాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. ఉదయం కూడా దాడులు కొనసాగాయని, దక్షిణ ప్రాంతంలోని పట్ణఆలపై ఇజ్రాయిల్ దాడిచేసినట్లు వెల్లడించింది.కస్మియా వంతెన సమీపంలోని కాఫ్రా, జెమా జ్మె, సఫద్ అల్ బతిఖ్, మజ్దల్ సెల్మ్, దైర్ అంటార్ సహా పలు పట్టణాలపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు వరుస దాడులు జరిపినట్లు తెలిపింది. హారిస్ పట్టణం పూర్తిగా దెబ్బతిందని పేర్కొంది.

## కాంగ్రెస్, టిఎంసి బెంగాల్ ప్రజల కలనను

# ధూళిగా మార్చాయి

» ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



ప్రజాభూమి ప్రతినిధి, కోల్‌కతా : అసన్‌సోల్ పారిశ్రామిక బలాన్ని పునరుద్ధరించి, మాఫియా పాలన నుండి విముక్తి కల్పించగలిగేది కేవలం బిజెపి-ఎన్‌డిఎ ప్రభుత్వమేనని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం మోడీ అసన్‌సోల్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. 'ఈ ఎన్నిక కేవలం ప్రభుత్వాన్ని మార్చడం గురించే కాదు. గతలో ఉన్న అసన్‌సోల్ పారిశ్రామికశక్తిని పునరుద్ధరించే ఎన్నిక ఇది. మాఫియా పాలన నుండి విముక్తి పొందే ఎన్నిక ఇది. ఈ పనిని బిజెపి-ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రమే సాధించగలదు అని మోడీ అన్నారు. బెంగాల్‌లో కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసిలతో సహా వరుస ప్రభుత్వాల హయాంలో జరిగిన దుర్వినియోగం, అవినీతి పెరిగిందని మోడీ ఆరోపించారు.

2 లో..

## వైఎస్ మరణం వేళ .. సిఎం పదవి కోసం ఎత్తులు

### ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ

- బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు
- ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు.

2 పేజీలో..



## బాలికల మృతిపై జగన్ దిగ్భ్రాంతి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అల్లూరి జిల్లా అనంతగిరి మండలం మూలగుమ్మి జలపాతంలో ముగ్గురు బాలికలు ప్రాణాలు కోల్పోవడంపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తూ జలపాతంలో పడి బాలికలు మృతిచెందడం అత్యంత విషాదకరమని తెలిపారు. ఇటీవలే ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి భవిష్యత్‌కోసం కలలు గంటున్నారని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని తెలిపారు. అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.




## జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తి
- సోషల్ మీడియా వేదికగా షర్మిల ప్రకటన
- సోదరుడు జగన్‌పై విమర్శల వర్షం
- వైఎస్ పేరును వాడుకున్నారే తప్ప ఆయనకు వారసుడు కాలేకపోయారని వ్యాఖ్యలు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు రాజధా నుల పేరుతో రుషికొండను మింగేసి, సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ కేవలం వైఎస్సార్ పేరును ఉపయోగించుకున్నారో తప్ప, ఆయన ఆశయాలకు వారసుడు కాలేకపోయారని విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు.




## సెల్ఫీ సరదా ..!

» ముగ్గురు విద్యార్థినుల ప్రాణాలు బలి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతగిరి : విహారయాత్రలో తీసుకున్న ఒక సెల్ఫీ ముగ్గురు విద్యార్థినుల నిండు ప్రాణాలను బలిగొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం మూలగుమ్మి వద్ద గురువారం జరిగిన ఈ ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. హుకుంపేట మండలం జుంబువలస గ్రామానికి చెందిన నలుగురు స్నేహితులు త్రిష, రత్నకుమారి, పవిత్ర, అంజలి కలిసి అనంతగిరి మండలంలోని మూలగుమ్మి జలపాతాన్ని సందర్శించారు.

- మిగతా 2లో..



## లెబనాన్‌పై దాడులు చేయమని మేమెప్పుడూ వాగ్ధానాలు చేయలేదు

: జెడి వాన్స్

వాషింగ్టన్ : అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్‌పై గత నెల రోజులకు పైగా భీకర దాడికి పాల్పడింది. తాజాగా బుధవారం రెండువారాల పాటు ఇరాన్‌పై బాంబు దాడులను నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

2 పేజీలో..

## మావిగన్ కామెడీ అయిపోయింది...



### ఆ పేరు చెప్పగానే జనాలు నవ్వుకుంటున్నారు : అనిత

- గత ప్రభుత్వం మాటలకే ప్రాధాన్యత ఇచ్చిందన్న అనిత
- నాయకులు కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని ఎద్దేవా
- కూటమి ప్రభుత్వం విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఏలూరులో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశంపై అనిత వ్యంగ్యంగా స్పందించారు. "మావిగన్ పేరు పెద్ద కామెడీ అయిపోయింది. ఆ పేరు ఎత్తితేనే ప్రజలు నవ్వుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అభివృద్ధి కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని, కనీసం ఒక ఫైర్ ఇంజిన్ కూడా కొనుగోలు చేయలేనంతగా ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించారు.

2 లో

## ఎందుకీ తొందరపాటు చర్య

### తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్



చెన్నై : లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిని అధికార పునర్వ్యవస్థీకరణగా ఆయన అభివర్ణించారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా నారీశక్తి వందన్ అధినియం ద్వారా పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయి. లోక్‌సభలో దక్షిణ రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుంది అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డిఎంకె వ్యతిరేకం కాదు. అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇది సంస్కరణ కాదు. అధికారాన్ని పునర్నిర్మించడం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ఆరోపించారు.

⏭ వివరాలు 2లో..

ప్రజాభూమి

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026



# కాంగ్రెస్, టిఎంసి బెంగాల్ ప్రజల కలనను ధూళిగా మార్చాయి

అయితే గత కొన్ని దశాబ్దాలుగా బెంగాల్ ప్రతి పార్టీని నమ్మడానికి ప్రయత్నించింది. కానీ వారందరూ బెంగాల్ ప్రజలకు ద్రోహం చేశారు. బెంగాల్ ప్రజల కలలను ధూళిలో కలిపారు. బెంగాల్ ప్రజల భవిష్యత్తును తొక్కేశారు. అందుకే ప్రజలు ఇకపై కేవలం మాటలపై ఆధారపడడానికి ఇష్టపడడం లేదు. బెంగాల్ ప్రజలు ఇప్పుడు గత పనితీరు ఆధారంగా తీర్పు చెప్పాలనుకుంటున్నారు. బెంగాల్‌ను అభివృద్ధి చేసి, ప్రగతి పథంలో ముందుకు నడిపించడంలో అత్యంత పటిష్టమైన పనితీరు కేవలం బిజెపికే ఉంది అని మోడీ అన్నారు.

అసన్సోల్ బొగ్గు గనుల ప్రాంతం టిఎంసి పాలనలో వాణిజ్యం మొత్తం సిండికేట్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. బొగ్గు బ్లాక్ మార్కెట్, బొగ్గు మాఫియా, ఇసుక మాఫియా, వీటితోపాటు భూమాఫియా ఈ అంశాలన్నీ ఈ ప్రాంతం మొత్తానికి పెద్ద భారంగా మారాయి. ఈ ప్రాంత యువత తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లివలసి వస్తోంది. ఇది మొత్తం బెంగాల్ రాష్ట్రం యొక్క దుస్థితి అని మోడీ పేర్కొన్నారు.

మన భారతదేశం 144 కోట్ల పౌరులతో కూడిన ఒక కుటుంబం. ఆ కుటుంబంలో వివిధ రాష్ట్రాలు కీలకమైన భాగాలుగా ఉన్నాయి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, భారతదేశ మొత్తం జాతీయ ఆదాయం వంద రూపాయలు అయితే అందులో బెంగాల్ ఒక్కటే 11 లేదా 12 రూపాయలు అందించింది. అయితే ఇక్కడ కాంగ్రెస్, లెఫ్ట్ ఫ్రంట్ యొక్క వరుస ప్రభుత్వాలు అన్నింటినీ పూర్తిగా నాశనం చేసి ధ్వంసం చేశాయి. 2011లో మీరు టిఎంసికి అవకాశం ఇచ్చినప్పుడు, జాతీయ ఆదాయంలో బెంగాల్ వాటా అప్పటికే కేవలం 6 రూపాయలకు పడిపోయింది అని మోడీ అన్నారు. ఇలాంటి పరిస్థితిని చక్కదిద్దుతారని నమ్మి మీరు టిఎంసిపై విశ్వాసం ఉంచారు. కానీ టిఎంసి బెంగాల్ ప్రజల పట్ల క్రూరత్వం, నిర్దయ విషయంలో ఊహకందని అన్ని హద్దులను దాటింది. సాధారణంగా బెంగాల్ ఆదాయం క్రమంగా తగ్గుతుండగా.. టిఎంసి ఎమ్మెల్యేలు, మంత్రులు, సిండికేట్‌ల బంగ్లాలు పెద్దవి అవుతున్నాయి. మే4వ తేదీ తర్వాత ఈ నిరంకుశ ప్రభుత్వం పోయి, బిజెపి ప్రభుత్వం వస్తుందని నేను మీకు హామీనిస్తున్నాను. ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్క సమస్యను మా ప్రభుత్వం పరిష్కరిస్తుంది అని మోడీ అన్నారు.

# జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు

2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు వైఎస్సార్ సాగించిన 1457 కిలోమీటర్ల పాదయాత్ర, కాంగ్రెస్‌ను రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకమని ఆమె గుర్తుచేశారు. ఆనాటి పాదయాత్ర నేటి అభివృద్ధికి నిర్వచనంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా జగన్ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "వైఎస్సార్ ఐడియాలజీ నిజంగా వైసీపీలో ఉంటే, జగన్ గారు సీఎం అయ్యి కూడా జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ నినాదాన్ని వాడుకుంటూ, సంపూర్ణ మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి, కల్తీ మద్యం అమ్ముతూ 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు నడిపారు?" అని నిలదీశారు. వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ మైనారిటీలపై దాడులు జరుగుతున్నా వైఎస్సార్ వారసుడిగా జగన్ ఎందుకు ఖండించలేదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు.వైఎస్సార్ హయాంలోనే సంక్షేమానికి అసలైన అర్థం లభించిందని షర్మిల అన్నారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ రుణాలు, 108/104 సేవలు వంటి ప్రతి పథకం ప్రజల కన్నీళ్ల నుంచి పుట్టిందేనని కొనియాడారు. వైఎస్సార్ ఐడియాలజీ బతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనేనని, ఆయన ఆశయాలు మళ్లీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ అభిమానులందరూ హస్తంతో జతకట్టాలని, ఆనాటి సంక్షేమ పాలనను మళ్లీ తీసుకొద్దామని పిలుపునిచ్చారు. "వైఎస్సార్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్సార్" అని ఆమె పునరుద్ఘాటించారు.

# సెల్ఫీ సరదా ..!



జలపాతం వద్ద నీటి హొయలను ఆస్వాదిస్తూ, అందమైన లోయలలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ కాలు జారి నలుగురూ ఒక్కసారిగా జలపాతంలో పడిపోయారు. త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16). వీరు ముగ్గురూ నీట మునిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అంజలి అనే బాలికను స్థానికులు కాపాడగలిగారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులంతా ఇటీవలే ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. పరీక్షల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు జలపాతానికి వెళ్లిన వారు ఇలా మృత్యువాత పడటం గ్రామస్తులను కలచివేస్తోంది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థినుల మృతదేహాలను వెలికితీశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# లెబనాన్‌పై దాడులు చేయమని మేమెప్పుడూ వాగ్ధానాలు చేయలేదు : జెడి వాన్స్

అయితే ప్రకటించిన కొద్దిసేపటికే ఇజ్రాయిల్ లెబనాన్‌పై వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో రెండు వందల మందికిపైగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంలోకి లెబనాన్ వస్తుందని వార్తలొచ్చాయి. అయితే ఈ వాదనల్ని అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ తోసిపుచ్చారు. ఈ విషయంపై తాజాగా ఆయన హంగేరిలో మీడియాతో మాట్లాడారు. శాంతి ప్రతిపాదనలో లెబనాన్‌ను చేర్చారా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు 'మేము ఎన్నడూ అలాంటి వాగ్దానాలు చేయలేదు' అని సమాధానమిచ్చారు. ఈ కాల్పుల విరమణ ఇరాన్, అమెరికా మిత్రదేశాలైన ఇజ్రాయిల్, గల్ఫ్ అరబ్ దేశాలకు మాత్రమే వర్తిస్తుందని, లెబనాన్‌కు వర్తించదని ఆయన నొక్కిచెప్పారు.

## అధికారంలో ఉంటే విధ్వంసం...

# లేకపోతే బెదిరింపులు

రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు.

ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాను. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం. ఈ జనవరి నుంచి మార్చి వరకు 21.23 లక్షల కొత్త పాసుపుస్తకాలు ఇచ్చాం. ఈ నెలలో 356 గ్రామాల్లో 1,56,433 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. జూలై నాటికి మరో 9 లక్షల పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. 11,099 గ్రామాల్లో కొత్తగా ఇవ్వాల్సిన 80 లక్షలు పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పంపిణీ చేస్తాం. 1.10 కోటి మందికి పాస్ పుస్తకాలు ప్రజలకు అందిస్తాం. కరెన్సీకి వాడే టెక్నాలజీనే పాస్ పుస్తకాలకూ వాడుతున్నాం. భవిష్యత్‌లో ఎవరూ రికార్డులు తారుమారు చేయలేరు. రాజీలేకుండా మూడుసార్లు పట్టాదారుకు చెప్పి ఈ కేవైసీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. క్యూఆర్ కోడ్ పెట్టాం. రికార్డుల లాకర్ సిస్టమ్ తెచ్చాం. దీని ద్వారా భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి తమ భూముల రికార్డులు లాక్ చేసుకోవచ్చు. రికార్డ్ లాకింగ్ అనేది రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**లక్షలాది ఎకరాలకు విముక్తి**

"1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం. అలాగే ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించేందుకు 2019లోనే ఆర్డినెన్స్ తెచ్చాం. 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు వరంగా మారనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని... నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. 22-ఏ నిషేధిత భూముల జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నాం. గత ప్రభుత్వంలో 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని 22ఏలో పెడితే గుర్తించాం. 22ఏపై కలెక్టర్ అధికారాలు వికేంద్రీకరిస్తున్నాం. జేసీ, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు బదలాయించాలని నిర్ణయించాం. దీంతో సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. వెబ్‌ల్యాండ్ తప్పులు సుమోటోగా సరిదిద్దేలా ఆర్డీవోలు, తహశీల్దారులకు అధికారం ఇస్తాం. ఇప్పటికి 13.59 లక్షల ఎకరాల భూమి ఫ్రీహోల్డ్ కింద ఉంది. ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాల భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేస్తున్నాం. భూ వినియోగ మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్ల సేవలను త్వరలో ప్రారంభిస్తున్నాం. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలు ఆటో-మ్యూటేషన్ చేశాం. సేల్, బహుమానం, పార్టీషన్ డీడ్స్‌లో 100 శాతం ఆటో-మ్యూటేషన్ తీసుకొచ్చాం. పట్టణ ప్రాంతంలోని ఆస్తులను కూడా ఆటోమ్యూటేషన్‌లోకి తీసుకువచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండకూడదు. ఆస్తి అమ్మితే నేరుగా మీ ఇంటికే పాస్ బుక్ వస్తుంది. ఆటోమ్యుటేషన్ తో పాటు, పాస్ బుక్ కూడా ప్రింట్ చేసి నేరుగా యజమానికి ఇంటికి అధికారులు పంపాలి. వారసత్వంగా వస్తున్న భూముల విషయంలోనూ సంస్కరణలు తెచ్చాం. రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడి ఆస్తులకు రూ.1,000తోనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం తెచ్చాం. రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి ఎదురు చూడకుండా స్లాట్ బుకింగ్ విధానం తెచ్చాం. ప్రభుత్వం కంటిన్యూ అయి ఉంటే ఇలాంటివన్ని ఎప్పుడో అమల్లోకి వచ్చేవి. కుటుంబ సభ్యులతో ఆస్తి వివాదాల విషయంలో పంతాలకు పోవద్దు. కన్నతల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి ఆదర్శం కాదు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి. పొలం గట్లు దగ్గర ఒక సెంటు కోసం కొట్లాడుకుని పోలీస్ స్టేనషన్ల చుట్టూ తిరుగుతుంటారు. కక్షలకు దూరంగా ఉండి గౌరవంగా బ్రతుకుదాం. భూ వివాదాలు ఉండే గ్రామాలను కలెక్టర్లు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి." అని సీఎం చంద్రబాబు సూచించారు.

**అమరావతికి రూ.2 లక్షల కోట్లంటూ తప్పుడు ప్రచారం**

"అమరావతి పేరు పలకడం కూడా ఇష్టం లేని వారికి పాలించే అర్హత ఎక్కడిది..? జగన్ లాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదు. మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారు. విజయవాడ, గుంటూరు సమీపంలో రాజధాని కట్టేందుకు నేను ఇచ్చిన పిలుపుతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమి స్వచ్ఛందంగా ఇచ్చారు. దేవతల రాజధాని అమరావతి. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అన్ని ప్రార్థనాలయాల్లో పవిత్రమైన నీరు, మట్టి తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. హైకోర్టు, సుప్రీంకోర్టు అమరావతికి మద్దతుగా నిలిచాయి. 2019కి ముందు బాబాయిని చంపి ఆ నేరాన్ని నాపై వేశాడు. నా చేతిలో కత్తి పెట్టి సాక్షి పత్రికలో తప్పుడు కథనం రాశారు. అమరావతిపై కక్ష గట్టి రైతుల త్యాగాలకు విలువ లేకుండా చేశారు. అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షలు ఖర్చు అని అసత్య ప్రచారం చేస్తున్నాడు. అమరావతి పేరు చెప్పడానికి కూడా ఇష్టపడని వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు. మహిళా రైతులను ఇబ్బందులు పెట్టారు. మహిళలు స్నానాలు చేస్తుంటే డ్రోన్ లతో చిత్రీకరించారు. వారిని జుట్టు పట్టుకుని బయటకు లాగారు. లాఠీలతో కొట్టారు. న్యాయస్థానం టూ దేవస్థానం కార్యక్రమం చేపడితే రోడ్డుపై భోజనం చేయనివ్వకుండా హింసించారు. అమరావతి నుంచి అరసవిల్లి వెళ్లాలంటే వారిపై దౌర్జన్యం చేశారు. మహిళల గురించి, నా భార్య గురించి వ్యక్తిగత దూషణలు చేశారు. గత ఐదేళ్లలో మహిళలను వాళ్లకు మహిళల గౌరవం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమరావతి మహిళలు వీరోచితంగా పోరాడారు. చివరకు న్యాయం గెలిచింది. అమరావతి అజరామరం. అమరావతే ఏపీ రాజధాని అని రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు 49 రాజకీయ పార్టీలు సపోర్ట్ చేస్తే ఒకే ఒక్క సైకో పార్టీ సపోర్ట్ చేయలేదు."అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**అధికారంలో విధ్వంసం...లేకపోతే బెదిరింపులు**

**సూర్యలంక బీచ్‌ను మినీ గోవాగా అభివృద్ధి**

"ప్రతీ వ్యక్తికి సంక్షేమం, అభివృద్ధి ఎలా అందుతోంది, అధికారులు ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నారో సమాచారం తెప్పిస్తున్నాం. ప్రజలకు సేవకులుగా పని చేస్తున్నాం. కుల, మత, ప్రాంతాల వారీగా రాజకీయాలు చేస్తే అభివృద్ధి ఉండదు. గత ఐదేళ్లు ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజానికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను మరో గోవాగా తయారుచేస్తాం. ఈ ప్రాంతంలో టూరిజాన్ని ప్రోత్సహించడం వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఇక్కడి ప్రజల ఆదాయం పెంచడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సముద్రపు నాచు సీవీడ్ ద్వారా మత్స్యకారులు స్థానికులకు అదనపు ఆదాయం వస్తుంది. మత్స్యకారుల జీవనోపాధికి నష్టం రాకూడదు. మన సముద్ర జలాలపై మత్స్యకారులదే హక్కు. ఇతర ప్రాంతాల జాలర్లు వస్తే ఉపేక్షించేది లేదు. గత ప్రభుత్వంలో 217 జీవో ద్వారా స్థానిక నీటి వనరుల్లో చేపల పెంపకానికి మత్స్యకారులను దూరం చేశారు. మేం అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేసి మత్స్యకారుల జీవనానికి సహకరించాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి హామీలు**

"రాష్ట్రం బాగుండాలంటే కూటమి ప్రభుత్వం సుదీర్ఘంగా అధికారంలో ఉండాలి. త్వరలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు అంతా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. నేను ఉద్యోగులకు అండగా ఉంటాను. వేమూరు నియోజకవర్గంలో తుంగభద్ర డ్రెయిన్‌పై బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నాం. కొల్లూరు ఫర్రీ రోడ్డుపై హెచ్ ఎల్ బీ నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయిస్తాం. భట్టిప్రోలు, పెసలకం రోడ్డుపై కల్వర్టు నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేస్తాం. రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. లంక గ్రామాలు కోతకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం. అలాగే వేమూరులో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పీ4 కింద రోడ్డు నిర్మాణానికి యాజలి గ్రామానికి చెందిన సత్యనారాయణ రాజు రూ.కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నరేంద్ర వర్మ, సీఎస్ సాయి ప్రసాద్, ఎంపీ కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎందుకీ తొందరపాటు చర్య



ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో దెబ్బతీస్తోంది. చర్చలకు, జవాబుదారీతనానికి చైతన్యవంతమైన వేదికగా ఉండాల్సిన పార్లమెంటు.. వాటికి దూరంగా ఉంటుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఇలాంటి చిత్తశుద్ధి పనులకు దూరంగా ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంటు సభ్యులకు మాట్లాడటానికి లేదా తమ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి సరైన సమయం కూడా లభించని దశ నడుస్తోంది. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ట ప్రభుత్వం- గరిష్ట పరిపాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది అని స్టాలిన్ ఫైర్ అయ్యారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 సమాఖ్య సూర్తికి కూడా విరుద్ధం అని స్టాలిన్ అన్నారు.రాష్ట్రాల వాణిని విస్మరించి, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యబద్ధం కాదు. ఇది భారతదేశ సమాఖ్య, బహుళత్వ స్వరూపాన్ని దెబ్బతీసే ఏకపక్ష అధికార దుర్వినియోగం అని స్టాలిన్ నొక్కి చెప్పారు. ఈ పునర్విభజన ప్రక్రియ జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్ష మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. ఈ చర్య పార్లమెంటు ప్రాతినిధ్యాన్ని స్పష్టంగా వక్రీకరిస్తుంది. బిజెపి ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల అధికార సమతుల్యతనే మార్చేస్తుంది. ఉత్తరాది రాష్ట్రాలకే అధికారం అనుకూలంగా చేస్తుంది. దక్షిణాది రాష్ట్రాల గొంతను నొక్కేస్తుంది అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో కేంద్రంపై మండిపడ్డారు. ప్రముఖ రాజకీయ నేత సిద్ధరామయ్య నొక్కి చెప్పినట్లుగా.. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్నిర్మాణం అని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తరాది రాష్ట్రాలు రెట్టింపు సీట్లను పొందనున్నాయి. దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతం వద్దే నిలిచిపోయింది. ఈ ప్రక్రియతో జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళం, తెలంగాణ వంటి రాష్ట్రాలను శిక్షించడం కంటే మరొకటి కాదు. సిద్ధరామయ్య, పినరరు విజయన్, రేవంత్‌రెడ్డిలతో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఈ చర్య సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, అధికారాన్ని కొన్ని ప్రాంతాల్లో కేంద్రీకరిస్తుందని సరిగ్గానే హెచ్చరించారు. నాలుగు రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో నారీశక్తి వందన అధినియమ్‌కు సవరణ ఎందుకు తీసుకొచ్చారని స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. రాష్ట్రాల ఎన్నికలు మధ్యలో ఉన్నప్పుడు దీర్ఘకాలిక నిర్ణయాన్ని ఎందుకు ముందుకు నెడుతున్నారు? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు జరిగిన ప్రయత్నాల మాదిరిగానే ఇది కూడా ఎన్నికల కథనాలను మలచడానికి ఉద్దేశించిన మరో రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోంది. ఇది ఎన్నికల లబ్ధి కోసం మోడీ ప్రభుత్వం పన్నిన రాజకీయ ఎత్తుగడని స్టాలిన్ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌లో క్రిమీ లేయర్ పరిమితి అంశాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా ఎత్తిచూపారు. 2027 కులగణనకు ముందు జరిగిన కులగణన, జనాభాగణన, రిజర్వేషన్ ప్రక్రియను ఆయన విమర్శించారు. తాము ఓబిసిలు, సామాజిక న్యాయ పరిరక్షకులమని ప్రభుత్వం చేసే వాదనలు పూర్తిగా డొల్ల. అది ఓబిసీలకు, వారి న్యాయమైన వాటాను నిరాకరించింది. అభివృద్ధి చెందిన భారతదేశం అని ఉపన్యాసాలు ఇస్తూనే దశాబ్దాలుగా రూ.8 లక్షల క్రిమీ లేయర్ పరిమితిని తొక్కిపెట్టింది. ఓబిసి మహిళల ప్రాతినిధ్యానికి ఎలాంటి అర్థవంతమైన హామీని ఇవ్వడం లేదు. 2027లో జరగనున్న తొలి సమగ్ర కుల గణన ఫలితాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు సాగాలనే తొందరపాటు కేంద్రం చిత్తశుద్ధి లోపాన్ని మరింత బయటపెడుతుంది. ఇది సాధికారత కాదు. సంస్కరణ ముసుగులో ఉన్న బహిష్కరణ. నియోజకవర్గాల పునర్విభజనకు దేనిపైన ఏ లెక్కలపైన ఆధారపడుతుందనేది అస్పష్టంగా ఉంది. జనాభా నియంత్రణకు ముందు కాలం నాటి 1971 గణాంకాలపైనా, లేక 2021 జనాభా లెక్కలపైన ఆధారపడుతుందా? దేనిపైనా స్పష్టత లేదు. కేంద్రం ఇస్తున్న అస్పష్టమైన హామీలు అనుమానాలను మరింత పెంచుతున్నాయి. ఈ చర్య రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతుంది. సరైన సంప్రదింపులు లేకుండానే శాసనసభలను విస్తరించడానికి లేదా పునర్నిర్మించడానికి బలవంతంగా నెట్టడానికి పూనుకున్న చర్య. ఇది సహకార సమాఖ్యవాదంపై ప్రత్యక్ష దాడి. ఇది సంస్కరణ కాదు. అధికారాన్ని కేంద్రీకరించడానికి, పార్లమెంటును బలహీనపరచడానికి, దక్షిణాదిని అణగదొక్కడానికి, సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించిన ఏకపక్ష రాజకీయ ప్రేరేపిత చర్య. ఈ అనవసరమైన తొందరపాటు ఎందుకు? అసలు లక్ష్యాలను ఎందుకు మారుస్తున్నారు? దీనివల్ల నిజంగా ఎవరు ప్రయోజనం పొందుతారు? ఈ ప్రశ్నలకు కేంద్రం నుంచి దేశానికి సమాధాలు కావాలి అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు

ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.

అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.

బాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# మావిగన్ కామెడీ అయిపోయింది...

గతంలో అవగాహన లేని నాయకులు ఇష్టానుసారం వ్యవహరించి కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని, కానీ కూటమి ప్రభుత్వం మోదీ, చంద్రబాబు, పవన్ మార్గదర్శకత్వంలో విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను అత్యాధునికీకరించి, మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే కొత్త మహిళా పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఏలూరులో ఈ కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026






# న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధ తీర్పులకు గంగాభవాని కృషి చేయాలి

**- వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం.ఏ సుభాన్**

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ అడ్వకేట్ గంగాభవాని 2026 ఎన్నికలలో గెలిచిన సందర్భంగా వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ మరియు అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. సభలో పలువురు వక్తలు గంగాభవాని సామాజిక రాజకీయ నిబద్ధతలను ఆమె ఉత్తమ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేఎంఏ సుభాన్ మాట్లాడుతూ ఎన్.ఆర్.సి షాహిన్బాగ్ ఢిల్లీ రైతు ఉద్యమాలలో ఆమె పాత్రను కొనియాడారు. నేడు రాజ్యాంగ వ్యతిరేక అంశాలే తీర్పులుగా న్యాయస్థానాలు వెలువరిస్తున్న నేపథ్యంలో గంగాభవాని గెలుపు ఒక ఆశాకిరణమని న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధ తీర్పులకు గంగాభవాని కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు...ఏపీ సి.ఆర్ రాష్ట్ర అధ్యక్షులు పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు మీడియా మీడియా వార్తలను కాక తామే నేరస్తులను గుర్తించడం పరిశోధించడం తీర్పులు ఇవ్వడం చివరికి తీర్పులు అమలు చేయడం కూడా చేస్తున్నాయని వార్తలను వార్తలు గాక న్యాయస్థానాలుగా పనిచేస్తున్నాయని ఈ క్రమం నేర పరిశోధనా సంస్థలను న్యాయస్థానాలను కూడా ప్రభావిత పరిచే స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితి మారాలని అందుకు గంగాభవాని తన పరిధిలో కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గంగాభవాని మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన అడ్వకేట్లకు, పార్టీలకు ప్రజా సంఘాల సంఘాలకు వ్యక్తులకు తన కుటుంబ సభ్యులకు విశేషంగా ధన్యవాదాలు తెలిపారు. తనకు లభించిన అవకాశం ద్వారా లాయర్ల సమస్యలు ప్రత్యేకించి స్త్రీల సమస్యలపై మానవ హక్కులపై బాధ్యతాయుతంగా కృషి చేస్తానని వా గ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ రాంప్ర సాద్ , రెడ్డి , పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి యోగా చేరాలి

ప్రజాభూమి, విజయవాడ:

లోటస్ దత్త క్రియ యోగా &వాకర్స్ అసోసియేషన్ విజయ వాడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం జరి గింది. దత్తక్రియ యోగా ప్రధాన ఆశయం ఇంటి ఇంటికి యో గా చేరాలి అందరు సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరు కుంటూ నూతన కమిటీ అధ్యక రాలు గా సుగసాని కోటేశ్వర మ్మ కార్యదర్శి గా హాలీమా, కోశాధి కారి గా వేములమాడ అనురాధ బాధ్యతలు తీసుకున్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వాకర్ కాకర్లపూడి శ్రీనివాస రాజు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎంవీ రావు మరియు వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ కార్యదర్శి వాకర్ ఆలమూరి అమరనాథ్ ,మద్దినేని చక్రధర్ , అన్నే కుసుమ నున్న జనార్దన్ తట వర్తి లోకైక జనని,, గోవాడ రమాదేవి , తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా మునిసిపల్ సమీక్షా సమావేశం నిర్వహణ

ప్రజాభూమి,పెడన

రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ వారు పెడన మున్సిపాలిటీ నందు సి హెచ్ నాగ నరసింహారావు కృష్ణా జిల్లా మునిసి పల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని, ప్రతి రోజు డ్రింకింగ్ వాటర్పై క్లోరిన్ పరీక్ష లు నిర్వహించాలని అధికారు




లను ఆదేశిం చారు. అలాగే, రాబో యే వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్ల విషయంలో, ప్రతి మునిసిపాలిటీలో కనీసం 50 శాతం అడ్వాన్స్ టాక్స్ వసూలు చేయాలని దిశాని ర్దేశం చేశారు. మునిసిపల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని కూడా సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో కృష్ణా జిల్లా మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు, డిప్యూటీ ఇంజినీర్లు (డీయీలు), రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై అసభ్య వ్యాఖ్యలు ఆర్.కే.పై పోలీసులకు ఫిర్యాదు చేసిన పేర్ని కిట్టు

**ఆర్.పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేత..**

**భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు**




మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ (ఆర్.కే.) మహిళా సమాజాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని మచిలీపట్నం వైసీపీ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్.కే.పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మచిలీపట్నంలోని ఆర్.పేట పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు.వికృత వ్యాఖ్యలు గర్హనీయంఅనంతరం పేర్ని కిట్టు మీడియాతో మాట్లాడుతూ.. ఆర్.కే. తన 'వీకెండ్ కామెంట్' కార్యక్రమంలో అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడటం గర్హనీయమని పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన మీడియా సంస్థకు అధినేతగా ఉండి, మహిళా లోకం సిగ్గుపడేలా వ్యాఖ్యలు చేయడం ఆయన వికృత మనస్తత్వానికి అద్దం పడుతోందని విమర్శించారు. రాజకీయ విమర్శల పేరుతో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మచిలీ పట్నం వైసీపీ టౌన్ ఇన్-ఛార్జ్ మేకల సుబ్బన్న, పలువురు కార్పొరేషన్ ఇన్-ఛార్జ్‌లు, పార్టీ నాయకులు ఇంచార్జ్ లు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఆర్.కే.పై తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు. రాధాకృష్ణ వైఖరికి వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.




# గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

**-జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆదేశం**

**- నిధుల నిలుపుదలపై ఆందోళన; అధికారుల గైర్హాజరీపై అసహనం**

**- అట్టహాసంగా కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం**

మచిలీపట్నం, ( ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ):

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆమె అధ్యక్షతన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న పలు కీలక సమస్యలపై సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరిగింది.

అధికారుల తీరుపై ఆగ్రహం:

ప్రజా సమస్యలను చర్చించే అత్యున్నత వేదికైన జడ్పీ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ముఖ్య అధికారులు గైర్హాజరు కావడంపై చైర్‌పర్సన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇలాంటి బాధ్యతారాహిత్యాన్ని సహించబోం" అని స్పష్టం చేస్తూ, గైర్హాజరైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓను ఆదేశించారు.

అభివృద్ధికి అడ్డంకిగా నిధుల కొరత:

జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు రావాల్సిన సుమారు రూ. 23 కోట్ల స్టాంప్ డ్యూటీ నిధులు నిలిచిపోవడం వల్ల గ్రామీణాభివృద్ధి కుంటుపడుతోందని హారిక ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంజూరైన రూ. 20 కోట్ల పనులలో, నిధులు లేక రూ. 14 కోట్ల విలువైన పనులు మధ్యలోనే ఆగిపోయాయని పేర్కొన్నారు. తక్షణమే ఈ నిధులను విడుదల చేసి స్థానిక సంస్థలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు:

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో స్థానిక జడ్పీటీసీలు, ఎంపీపీలను ఆహ్వానించకుండా అధికారులు ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడంపై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులను విస్మరించడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తీర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి:ముఖ్యంగా కృత్తివెన్ను వంటి తీర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కొన్ని చోట్ల అపరిశుభ్ర నీరు సరఫరా అవుతోందని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్, ఆర్‌డబ్ల్యూఎస్ (RWS) అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి స్వచ్ఛమైన నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


పాల్గొన్న ప్రముఖులు:

ఈ సమావేశంలో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జడ్పీ సీఈఓ డాక్టర్ జే. అరుణ, డిప్యూటీ సీఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎం.ఎస్. బేగ్, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు మరియు ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కళాకారులపై మమకారం చాటుకున్న మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధా

**స్వయంగా ఇంటికి వెళ్లి 'వీణ'ను బహుకరించిన వైనం..**



మచిలీపట్నం,

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా):

రాజకీయాల్లోనే కాకుండా వ్యక్తిగత జీవనంలోనూ మానవీయ సంబంధాలకు, సంప్రదాయాలకు పెద్దపీట వేసే మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం మరోసారి తమ ఉదారతను చాటుకుంది. పేర్ని నాని ధర్మపత్ని జయసుధా ఒక అరుదైన కళాకృతిని, ఒక నిస్వార్థ కళాకారిణికి అందించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశమైంది.కళాకారుల పట్ల ప్రత్యేక అభిమానంపేర్ని జయ సుధా కి ఆధ్యాత్మికతతో పాటు కళలు మరియు కళాకారులంటే ఎంతో గౌరవం. ఆ ఇష్టంతోనే ఆమె ప్రత్యేకంగా ఒక అద్భుతమైన వీణను తయారు చేయించారు. కేవలం కానుకగా పంప డం కాకుండా, స్వయంగా వారి నివాసా నికే వెళ్లి ఆ వీణను అందజేయడం ఆమె సంస్కారానికి అద్దం పడుతోంది.గ్రహీత ఆనంద భాష్పాలు – "ఇది నా పూర్వజన్మ సుకృతం" జయసుధా,నాని చేతుల మీదుగా వీణను అందుకున్న సదరు మహిళా మూర్తి సోషల్ మీడియాలో మాట్లాడు తూ అత్యంత భావోద్వేగానికి లోనయ్యారు. పేర్ని నాని భార్య జయసుధా ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు మాత్రమే కాదు, కళాకారులను మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తి. స్వయంగా మా ఇంటికి వచ్చి, ఇంతటి అద్భుతమైన వీణను బహుకరించడం నా జీవితంలో మర్చిపోలేని మధుర ఘట్టం. వారి అభిమానం చూస్తుంటే నాకు మాటలు రావడం లేదు. ఒక కళాకారుడికి ఇంతకంటే గొప్ప గౌరవం ఏముంటుంది?" అని ఆమె తన ఆనందాన్ని పంచుకున్నారు.సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలుఈ అపురూప ఘట్టానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. "ఒక మంచి మనసున్న వ్యక్తి.. మరో కళాహృదయం ఉన్న వ్యక్తికి అందించిన అరుదైన కానుక" అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. రాజకీయాలకు అతీతంగా పేర్ని కుటుంబం చూపుతున్న ఈ ఆత్మీయత అందరినీ ఆకట్టుకుంటోంది.





# మహిళల కోసం మహిళా సాధికారిక వాణిజ్య సముదాయ వసతులు ఏర్పాటు

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక వెల్లడి**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మహిళలు తమ కాళ్లపై నిలబడి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునే లక్ష్యంతో కృష్ణా జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక వాణిజ్య సముదాయం ఏర్పాటు చేయబడింది. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక వెల్లడించారు.జిల్లా పరిషత్ నుంచి 15 శాతం స్త్రీ మరియు శిశు సంక్షేమ నిధుల కింద రూ.2 కోట్ల వ్యయంతో ఈ వ్యాపార సముదాయం నిర్మించబడింది. ఈ సముదాయాన్ని చైర్పర్సన్ ఉప్పల హారికతో పాటు జాయింట్ కలెక్టర్ యమ్. నవీన్, జడ్పీటీసీ సభ్యులు నేడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప్పల హారిక మాట్లాడుతూ, మహిళలు చిరు వ్యాపారాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ షాపింగ్ సముదాయం ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

# పెడన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, పేషెంట్ లకు ఫ్రూట్స్,రొట్టెలు పంపిణీ



**పెడన లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో గర్భిణీ స్త్రీలకు మరియు రోగులకు పోషకాహార పంపిణీ కార్యక్రమం**

పెడన ప్రజాభూమి

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.... పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెల జరుగు గర్భిణీ స్త్రీల హెల్త్ చెకప్ నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు లైన్స్ క్లబ్ సభ్యులు వక్కలగడ్డ వెంకట్రావు, రిబ్బ పవన్, గూడూరు ఓంకారేశ్వర శర్మ మరియు దాతల సహకారంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెడన లైన్స్ క్లబ్ అధ్యక్షులు బెజవాడ నాగరాజు, కోశాధికారి మామిడి వెంకట వర ప్రసాద్ , లయన్స్ క్లబ్ సభ్యులు చోడవరపు అప్పారావు, వెలువుల రాఘవులు, పామర్తి పైడేశ్వరరావు, లైన్స్ సేవా సభ్యులు , జంపాన శ్రీను, గోపిశెట్టి భాను కిరణ్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మచిలీపట్నం జిల్లా పరిషత్ ప్రాంగణంలో నూతన దుకాణ సముదాయం ప్రారంభం

**ముంబై మోడల్‌లో అభివృద్ధి పనులు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక**

**పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, సీఈవో అరుణ మరియు ప్రజాప్రతినిధులు**



మచిలీపట్నం,

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ముంగిట నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయాన్ని గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాలను ప్రారంభించిన అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు.ఆదాయ వనరుల పెంపుపై దృష్టిఈ సందర్భంగా చైర్మన్ హారిక మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఆదాయాన్ని మెరుగుపరిచే దిశగా ఈ దుకాణాల సముదాయాన్ని నిర్మించినట్లు తెలిపారు. నగర నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతం వ్యాపారాలకు ఎంతో అనుకూలమని, దీని ద్వారా జెడ్పీకి శాశ్వత ఆదాయం



లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు ఈ దుకాణాల ద్వారా అందుబాటులోకి రానున్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రముఖుల భాగస్వా మ్యంఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ పాల్గొని, జిల్లా పరిషత్ చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్ర మాన్ని అభినందించారు. జిల్లా పరిషత్ సీఈవో అరుణ నిర్మాణ వివరాలను వివరించగా, జిల్లాలోని పలు వురు ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి, జిల్లాలోని వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు మరియు జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ హారిక ని మరియు జేసీ నవీన్ ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.మచిలీపట్నం అభివృద్ధిలో భాగం గా జిల్లా పరిషత్ తీసు కుంటున్న ఇటువంటి నిర్ణయాలు అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏబీఎన్ రాధాకృష్ణ పై మాజీ మంత్రి వేలంపల్లి పిర్యాదు



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

విజయవాడలో రాధాకృష్ణపై మాజీ మంత్రి ఫిర్యాదు ABN ఆంధ్రజ్యోతి MD రాధాకృష్ణ మహిళల గౌరవాన్ని కించపరిచారంటూ YCP నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వన్ టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. నైతిక విలువలు వదిలేసి, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన RKతో పాటు ABN యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 10, ఏప్రిల్ 2026


## అవసరార్థులకు ఉచిత వైద్యం - ఏలూరులో ఎమ్మెల్యే చంటి సేవలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక పవర్ పేటలోని శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అవసరార్థులకు ప్రభుత్వ సహాయంతో పాటు తన వంతుగా చేయూతను అందించాలన్న లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఏలూరు ఆశ్రమ ఆస్పత్రి వైద్యులు ఈ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, డివిజన్ ఇన్చార్జీలు నాయకులు పాల్గొన్నారు.

## కే ఆర్ ఆర్ గ్రూప్ విద్యా సంస్థలలో దైవానుభూతి నిండిన ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

కే ఆర్ ఆర్ గ్రూప్ విద్యా సంస్థల ప్రాంగణం, తడికలపూడి గ్రామంలో భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతతో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. చిలుకూరి ఉదయ్ భాస్కర్ రెడ్డిచే, శ్రీ చెలికాని భాస్కర రావు ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం ఎంతో భక్తి భావంతో నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో కే ఆర్ ఆర్ గ్రూప్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ కొర్రపాటి సుధాకర్, ప్రిన్సిపాల్ మూర్తి, అధ్యాపక బృందం సమేతంగా పాల్గొని దైవస్మరణలో లీనమయ్యారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సుమారు మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ పారాయణం హనుమంతుని కృపాకటాక్షాలను ప్రసాదిస్తూ ప్రాంగణమంతా పవిత్రతతో నింపింది. ఈ దైవకార్యక్రమం ద్వారా విద్యార్థులలో భక్తి, శాంతి, ధైర్యం పెంపొందాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు.

## ఏలూరు పర్యటనలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.

### ఆత్మీయ స్వాగతం పలికిన ఏపీఎస్ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లాలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సుడిగాలి పర్యటన చేశారు.. ఏలూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకి ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు.. నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి.అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పదో అభివృద్ధి పనులు ప్రారంభించారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

-మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు జాప్యం తగదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన గురువారం పాలకొల్లులో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా అబ్దుల్ కలాం పార్కు వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్, 27 వార్డు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, ప్రభుత్వాసుపత్రి సుందరీ కరణ, ఎన్టీఆర్ కళాక్షేత్రం పనులను పరిశీలించారు. ఆయా పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలను ఆరా తీశారు. వారం వారం పనుల్లో పురోగతి కనిపించాలని ఆ దిశగా అధికారులంతా దృష్టి పెట్టాలని మంత్రి తెలిపారు. ఆయా పనుల వద్ద పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోనే అభివృద్ధిలో పాలకొల్లు నియోజకవర్గంను మొదటి స్థానంలో నిలిపేలా కొట్లాది రూపాయలు నిధులు తీసుకు వస్తున్నానని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పనులు కనిపించాలని తెలిపారు. అందులో భాగంగానే పాలకొల్లు పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే వీటన్నిటిని ప్రజలు ఉపయోగించుకునేలా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయనతో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారధి, పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పొట్నూరి శ్రీనివాసరావు, బత్తుల మేరీ నిర్మల కుమారి, బిర్దుకోట శేఖర్, వట్టం గణేష్, మల్లంపల్లి పకీర్ బాబు, బేరం శ్రీరామచంద్రమూర్తి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీవల్లి పద్మని కలిసిన జనసేన నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండల జనసేన పార్టీ తరపున మన తడికలపూడి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించిన వల్లి పద్మని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో బొబ్బిలి వీరబాబు, మస్తాన్వలి, మున్నంగి శ్రీనివాస రావు వివిధ గ్రామాల నుండి వచ్చిన వారు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహిళా పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం

### హోం మంత్రి వంగలపూడి అనితకు అపూర్వ స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. తొలుత ఆమెకు ఘన స్వాగతం లభించింది. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన అభయ షీ బాక్స్ ను ఆమె ప్రారంభించారు. అనంతరం మంత్రి అనితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో గ్రూప్ ఫోటోలు దిగారు. మహిళా కానిస్టేబుల్ ను పలకరిస్తూ వారి యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను కూడా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి టౌన్ సెక్రటరీ రెడ్డి నాగరాజు, టిడిపి నాయకులు ఆర్నెపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలి

కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ దాఖలు చేసిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ శ్రేణులు కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మహిళలను అవమానించేలా మాట్లాడటం సమాజానికి హానికరమని, ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధ్యతారహితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ఏబీఎన్ రాధాకృష్ణ వెంటనే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ జాబ్ మేళా

- 1315 మందికి పైగా ఉద్యోగావకాశాలు
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని పోలవరం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 16కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, సుమారు 1315 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బీటెక్, ఐటీఐ, ఫార్మసీ తదితర అర్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు అర్హులని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి కె. ప్రవీణ్, కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్, తమ్మన సాంబశివరావు, కక్కిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ప్రారంభించండి

- ప్రజాప్రతినిధులు చొరవచోపాలి.
- రానున్న రోజుల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో నిర్మాణం చేపట్టిన వాటర్ ట్యాంకును వెంటనే ప్రారంభించి రానున్న వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని సిపిఎం జీలుగుమిల్లి శాఖ కార్యదర్శి ఎన్ వి అప్పారావు కోరారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో ఏర్పడిన విద్యుత్ సమస్య ఫలితంగా ఇప్పటికే రామన్నపాలెం కాలనీలో మంచినీటి సమస్య గత రెండు రోజులుగా తీవ్రంగా ఉందన్నారు. ఈ వాటర్ ట్యాంక్ ప్రారంభించడం వల్ల రామన్నపాలెం కు ఎంఆర్ఓ ఆఫీస్ వెనకాల కాలనీకి భగత్సింగ్ కాలనీకి జ్యోతిబా అంబేద్కర్ కాలనీకి నిరంతరం మంచినీటి సరఫరా కొనసాగుతుందన్నారు. భగత్ సింగ్ కాలనీలో 50.90 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన 50 వేల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తయి మూడు నెలలు కావస్తుంది అన్నారు. ట్యాంకులు ప్రారంభించి ఉంటే ప్రస్తుతం. మంచినీటి సమస్య రామన్నపాలెంలో తలెత్తి ఉండేది కాదన్నారు. ట్యాంక్ నిర్మాణం పూర్తయిన ఇప్పటికీ విద్యుత్ లైన్ కోసం దరఖాస్తు చేయకపోవడం ఆర్డబ్ల్యూఎస్ పంచాయతి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం



ఉన్నతాధికారులు వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గగ్గోలు పెడుతున్న అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదన్నారు.



స్థానిక ప్రజాప్రతినిధులు సైతం జోక్యం చేసుకొని విద్యుత్తు లైను దరఖాస్తు చేయించి మంజూరు చేయించి ట్యాంక్ ని వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. పంచాయతీ పాలకవర్గాలు పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారులు దృష్టి సాధించాలని అన్నారు.

## అమరావతి అంశంపై వైసీపీపై టీడీపీ నేతల విమర్శలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

అమరావతి రాజధాని అంశంపై కేంద్రం ఇచ్చిన గుర్తింపు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ కొత్త రాజకీయ నాటకాలకు తెరతీశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల గౌరవం, భద్రత వంటి అంశాలపై మాట్లాడే నైతిక హక్కును వైఎస్ఆర్సిపి ఎప్పుడో కోల్పోయిందని ఆయన ఆరోపించారు. గతంలో అసెంబ్లీలో నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, హోం మంత్రి అనిత వంటి మహిళలపై జరిగిన అవమానాల సమయంలో మౌనం పాటించిన నాయకులు, ఇప్పుడు నకిలీ సెంటిమెంట్ తో డ్రామాలు ఆడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. సొంత కుటుంబ సభ్యులపై అసభ్య వ్యాఖ్యలు వచ్చినప్పుడు స్పందించని వారు, చిన్న చిన్న విషయాలను పెద్దగా చూపిస్తూ ఆందోళనలు చేయడం,



కేసులు పెట్టడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు తమ తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా కంఠంశెట్టి శ్రీనివాసరావు, చవల జగన్నాధం, కాసా విజయసాగర్, పల్లి ఏసు, అత్తిలి వెంకటేశ్వరావు తదితరులు మాట్లాడారు.

### ఏలూరులో అత్యా ధునిక హంగులతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనంను ప్రారంభించిన

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత గురువారం జిల్లాకు విచ్చేసి పలు పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన వీడు గ్రామంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గల అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హోంమంత్రికి వేద ఆశీర్వచధాన్ని అందించారు. తదనంతరం జిల్లాలోని పెదపాడు పోలీస్ స్టేషన్ భవనానికి శంకుస్థాపన నిర్వహించి అక్కడ ఉన్న పాత పోలీస్ స్టేషన్ భవనా స్థితిగతులను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, భవిష్యత్ అవసరాలకు అను గుణంగా ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయ ప్రాంగణం నకు అతి సమీపములో నిర్మించిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి ప్రారంభించారు. 30 సెంట్ల విస్తీర్ణంలో, 2 కోట్ల 73 లక్షల రూపాయల వ్యయంతో అన్ని రకాల హంగులతో ఈ రెండం తస్తుల భవనాన్ని నిర్మించారు. ఈ భవనము లో శిశు సంరక్షణ కేంద్రం స్టేషన్ కు వచ్చే మహిళలతో పాటు వారి చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా 'చిల్డ్రన్స్ ప్లే ఏరియా' అవసరమైన సదుపాయాలను కల్పించడం ఈ భవనం యొక్క ప్రత్యేకత. ఆధునిక వసతులు మహిళా, పురుష సిబ్బంది కోసం విడివిడిగా అత్యా ధునిక బేరాకులు. విశాలమైన కాన్ఫరెన్స్ హాల్, సమావేశ మందిరాలు. సురక్షితమైన లాకప్ గదులు, సందర్శకుల కోసం వెయిటింగ్ హాల్. సాంకేతికత భావితరాల అవసరాలకు తగ్గట్టు గా, పూర్తి స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా నెట్‌వర్కింగ్ డిజిటల్ సదుపాయాలను ఇక్కడ అధికారులు ఏర్పాటు చేశారు. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకునేలా, వారికి స్నేహ పూర్వక వాతావరణం కల్పించడమే, మహిళలకు ఏదైనా కష్టం సంభవించిన యెడల పుట్టింటికి వెళ్లి ఏ విధముగా వారి యొక్క సమస్యలను తెలియ చేసుకుంటారో అదే విధమైనటు వంటి అదే విధముగా మహిళా పోలీస్ స్టేషన్ కి మహిళలు వచ్చి వారి బాధలను తెలియచేసుకునేలాగా ఈ నూతన భవన లక్ష్యమని పేర్కొన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన



ఇటువంటి భవనాలు పోలీస్ సేవల నాణ్యతను మరింత పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకశీగా తయారు చేయబడిన "షీ బాక్స్" ను ప్రారంభించి ఈ సందర్భంగా షి బాక్స్ ను గురించి తెలియజేస్తూ పోలీస్ స్టేషన్ వరకు వచ్చి వారి యొక్క సమస్యలను తెలియజేసుకోలేనటువంటి మహిళల కొరకు ధర్మా యాప్ న్యాయ సహాయకు ద్వారా వారి యొక్క సమస్యను ఈ షీ బాక్స్ వద్ద వాయిస్ రికార్డ్ చేసిన వెంటనే సంబంధిత అధికారు లకు సదరు రిపోర్టును తన అంతట తానుగా రూపొందించి సంబంధిత అధికారులకు తెలియజేయడం జరు గుతుందని ఇటువంటి వినూత్న కార్యక్రమా లను రూపొందించడంలో ఏలూరు జిల్లా ఎస్పీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుఎన్నోసార్లు ప్రసంచినారని, రానున్న కాలంలో మెరుగైన సేవలను అందించుటలో ఏలూరు జిల్లాకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, ఏలూరు జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఏలూరు జిల్లాని ఎంపిక చేయడం జరిగిందని నేర నియంత్రణ కొరకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, మున్సిపల్ చైర్మన్ నూర్జహాన్, రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి, ఐపీఎస్ జయ శర్మ జంగారెడ్డిగూడెం ఏ ఎస్ పి సుష్మిత, డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు రవి చంద్ర, ఇతర ప్రజా ప్రతినిధులు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

ఆదర్శ కమ్యూనిస్టు నేత చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతిని సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పోరాట పంథాను అవలంబించిన రాజేశ్వరరావు, సిపిఐ మరియు కార్మిక ఉద్యమాలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. "దున్నేవాడికే భూమి" నినాదంతో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి, పేదలకు భూముల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను అనుసరించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమానికి కురెళ్ళ వరప్రసాద్ అధ్యక్షత వహించగా, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసంతవాడలో మెగా వాటర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

- రూ.850 కోట్లతో 7 లక్షల మందికి సురక్షిత తాగునీరు
- సెంట్రల్ డెల్టాలో అమరజీవి జలధారకు శ్రీకారం.



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట.

ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా అమరజీవి జలధార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆత్రేయపురం మండలం వసంతవాడ గ్రామంలో మెగా వాటర్ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రూ.850 కోట్ల వ్యయంతో సెంట్రల్ డెల్టా ప్రాంతంలో సుమారు 7 లక్షల మందికి తాగునీరు అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, అమలాపురం నియోజకవర్గాలకు చెందిన 11 మండలాల ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. వసంతవాడలో 10 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి హెడ్‌వర్క్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందకరమని చెప్పారు. భూమి అందించిన రైతులను సన్మానించి అభినందించారు. ప్రాజెక్టు అమలులో భాగంగా ప్రతి ఇంటికి నీటి కుళాయిలు ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న వాటర్ ట్యాంకులకు సురక్షిత తాగునీరు లింక్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును మెగా ఇంజనీరింగ్ సంస్థతో పాటు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనసీమ ప్రాంత ప్రజలకు దీర్ఘకాలికంగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే ఈ ప్రాజెక్టు కొత్తపేట నియోజకవర్గంలో ఏర్పాటు కావడం అదృష్టమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అలాగే కూటమి పాలనలో ఆత్రేయపురం మండలం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, లొల్లలాకుల పునర్నిర్మాణం, టెంపుల్ టూరిజం, డ్రాగన్ పడవల పోటీలు వంటి పలు కార్యక్రమాలతో మండలం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాడపల్లిలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బండారు

ప్రజా దర్బార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ప్రభుత్వ పథకాలను, సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలియజేశారు. వాడపల్లి సచివాలయం వద్ద గురువారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష సంఖ్యలో స్పందన కనిపించింది. మొత్తం 73 మంది తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అధికంగా ఇంటి స్థలాలు, పింఛన్లు వంటి సమస్యలతో పాటు మరికొన్ని సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజా దర్బార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు పిలుపునిచ్చారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని పరిష్కరించాలన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.

### బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచం ద్రపురం నియోజవర్గం ద్రాక్షారామం గ్రామంలో ఎస్ వి వారి శ్రీలక్ష్మి శర్వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు యాన్యువల్ సెలబ్రేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తొగరుమూర్తి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలు సాధించడానికి నాలుగు అంశాలు ఉంటాయని అవి వినటం, రాయటం, చదవటం, మాట్లా డడం ,కానీ విద్యార్థులకు అన్ని సరిగా ఉన్నా మాట్లాడడం అలవాటు చేసుకోలేక కమ్యూనికేషన్స్ స్కిల్స్ కోల్పోతున్నారని తెలిపారు.ఎంతో పరిజ్ఞానం ఉండి కూడా ఆవగింజంత ప్రెజెంటేషన్ ఇవ్వలేక ఇంటర్వ్యూ లలో ఫెయిలవుతున్నారని మూర్తి పేర్కొన్నారు.అధ్యాపకులు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తే ఈ సమాజానికి గొప్ప సామర్థ్యాలు ఉన్న వ్యక్తులను పరిచయం చేసిన వారవుతారని తెలిపారు.

తల్లిదండ్రులు చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చి వారి జీవితాన్ని నాశ నం చేస్తున్నారని, పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని యోగా, సూర్య నమస్కా రములు బాస్కెట్బాల్,జిమ్,షటిల్ వంటి వాటి లో శిక్షణ ఇప్పించాలని తెలిపారు. ఇవన్నీ విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థులు కూడా చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు లోను కాకుండా మీ పర్సనాలిటీ డెవలప్ చేసుకోవడానికి, ఉన్నతమైన లక్ష్యంతో చదువుకోవాలని హితవు పలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి శర్వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత గంగుమల్ల సోమేశ్,డాక్టర్ మధు కుమార్,నరాల రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై తుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన దాడిశెట్టి రాజా



ప్రజాభూమి ప్రతినిధి-తుని

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ తన కొత్త పలుకు శీర్షికలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, పార్టీని మరియు ముఖ్యంగా పార్టీ నాయకుల కుటుంబ సభ్యులను ఉద్దేశించి అత్యంత నీచమైన, నికృష్టమైన భాషతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తుని నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేశారు. కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఈ మేరకు తుని పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. రాజకీయ విమర్శల ముసుగులో నాయకుల భార్యలను, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించడం పత్రికా విలువలకే విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ

### ఆహుతులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ విద్యార్థులకు వీడ్కోలు సభను గురువారం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండడానికి ఎన్ఈ అవకాశాలు ఉన్నాయని, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయాలనుకున్నవారు బి.ఎ చదవడం వల్ల పోటీపరీక్షలకు సులువు అవుతుందని, బి.ఎ చదువుతున్న వారందరికీ కూడా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు . అలాగే ఉన్నత విద్యా అవకాశాలకి సైతం ఆస్కారం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై పద్మజ , ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. రమణ ,ఎకనామిక్స్ అధ్యాపకులు బి. రవిబాబు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు .విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొ ని సాంస్కృతిక కార్యక్రమాల్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించాగా ఆహూతులను ఆకర్షించారు.

### కలెక్టర్ మహేష్ కుమార్

## కలెక్టరేట్‌లో మినీ జాబ్ మేళా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో ఈ నెల 10 శుక్రవారం నాడు స్థానిక కలెక్టరేట్ నందు గల వికాస కార్యాలయం మినీ ఉద్యోగమేళా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ ఈ అవకాశాన్ని అందుపుచ్చుకొని మరిన్ని ఉన్నత శిఖరాలు ఆరాధించాలని ఆయన కోరారు.ఆపోలో టైర్స్, శ్రీసిటీ కంపనీ సంబంధించి ఇంటర్వ్యూలు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జరుగును కావున జిల్లాలోని 18 నుండి 23 సంవ త్సరాల లోపు వయస్సు కలిగిన పురుష మరియు స్త్రీ అభ్య ర్థులు డిగ్రీ, ఐ టి ఐ మరియు డిప్లొమా పూర్తి చేసిన వారు మీ యొక్క బయోడేటా తో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలు పూర్తి అయినా వెంటనే ఎంపికైన వారికి ఎంపిక పత్రాలు అందజేయ బడతాయని వెంటనే జాయినింగ్ కూడా జరుగుతుందని ఆయన తెలిపారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి వేగం

-రూ.2.5 కోట్ల పనులకు శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా పరిధిలోని వాడపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా పలు కీలక పనులకు శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలో సుమారు రూ.1 కోటి 75 లక్షల వ్యయంతో 8.88 సెంట్ల విస్తీర్ణంలో నూతన పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రారంభించారు. ఈ పార్కింగ్ ప్రదేశంలో భూమి ఫిల్లింగ్, లెవెలింగ్ పనులు పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాహన నిల్వ సదుపాయం కల్పించారు.అదేవిధంగా, జల జీవన్ మిషన్ పథకం కింద రూ.94 లక్షల 50 వేల అంచనాతో 200 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్) నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా చేయడం లక్ష్యంగా ఈ నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సలాది నాగేశ్వరావు, చలుమూరి రాంబాబు, తమ్మన సాయి ప్రసాద్, సరేళ్ల సరిత, పెండ్యాల భవాని, యల్లమిల్లి చంద్రకుమారి, చింతపల్లి సత్యనారాయణ, గంగవరపు పద్మావతి, దాలిపర్తి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వాడపల్లి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

## ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించేందుకు అధికారులచే అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఉత్తర్వులు మేరకు అమలాపురం లోని పేరూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామంలో ఉన్న పెద్దలతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 14వ తారీఖున జరగబోవు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సదస్సు లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , ఎవరికి ఇబ్బంది లేకుండా, చట్టపరిధిలో సామరస్య పూర్వక వాతావరణంలో జరుపుకోవాలని అమలాపురం తాసిల్దార్ వి .దివాకర్ , పట్టణ సిఐ పి వీరబాబు సూచించారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డ్ అందుకోవడం గర్వంగా ఉంది: అరుణ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-విజయనగరం

సేవలకు గుర్తింపు గా బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలో పుసపతిరేగా సి.ఎం.ఎస్ ట్రస్ట్ మరియు మైలార్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని అభివృద్ధి దిశగా నడిపించారు. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో "ప్రతి ఇంటికి ఒక వ్యాపారం" అనే లక్ష్యంతో పారిశ్రామిక వ్యాప్తి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలు, అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం కృషి చేస్తున్న అరుణ్ కుమార్ (అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్) ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుమారు 2000 కుటుంబాల సమక్షంలో అరుణ్ కుమార్ కు "బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు" ను అందజేశారు. ఈ ఘనమైన అవార్డు అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఈ అవకాశం కల్పించిన దేవునికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తన పిల్లల కొరకు నిరంతరం ప్రార్థిస్తూ, తనకు అండగా నిలుస్తున్న కుటుంబానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0లో ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐకి డబుల్ విజయం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి సమీపంలోని డా. ఆర్.వి.ఆర్. ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) విద్యార్థులు జాతీయ స్థాయి ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0లో అద్భుత ప్రతిభ కనబరిచి డబుల్ విజయాన్ని సాధించారు. ఈ పోటీలో చందు యర్రా, పి. సుల్తాన్ ఖాన్, టి. భిక్ష్మయ్యల బృందం రూ.15 లక్షల ప్రాజెక్టుతో ఎంపిక కాగా, మహమ్మద్ ఇషా రెహ్మాన్ తదితరుల బృందం రూ.10 లక్షల ప్రాజెక్టుతో ఎంపికై విశిష్ట స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు విద్యార్థులకు ఎంపిక పత్రాలు అందజేసి అభినందించగా, సీఈఓ ఎం. తేజసాయి, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ జి. సాంబ శివరావు, డాక్టర్ సి. నాగభాస్కర్ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. మెంటర్లు బి. వేణుగోపాల్, వై. అర్పిత అందించిన మార్గదర్శకత్వం ఈ విజయానికి దోహదపడిందని తెలిపారు. విశ్వవిద్యాలయం పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్తోందని అధికారులు పేర్కొన్నారు.

## కాజులూరులో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు విద్యాశాఖ శ్రీకారం

### విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వినతి




ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలంలో రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య మరింత పెంచేందుకు కాజులూరు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకుని గురువారం మండల కేంద్రమైన కాజులూరులో మండల స్థాయి ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల విద్యార్థిని తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పిస్తే కలిగే సౌకర్యాలు లాభాలను సందర్భంగా అధికారులు వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యా శాఖ అధికారులు దాసరపల్లి డేవిడ్, పి.జాన్, ప్రధానోపా ధ్యాయులు, కాజులూరు క్లస్టర్ ప్రధానో పాధ్యాయులు మార్ని. విష్ణు మూర్తి, ఎం పీఎస్,హెడ్ మాస్టర్ దుర్గారావు, మండల ఏవోగ. పద్మలత, ఉపాధ్యా యని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మారని తుని తలరాత: స్వల్ప వర్షానికే పట్టణం జలమయం!

ప్రజాభూమి ప్రతినిధి-తుని



రాజకీయ నాయకులు మారుతున్నా, పాలక పక్షాలు మారుతున్నా తుని పట్టణ ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఏళ్లు గడుస్తున్నా పట్టణంలోని మౌలిక సమస్యలు పాలకులకు పట్టకపోవడం గమనార్హం. నిన్న కురిసిన స్వల్ప వర్షానికే పట్టణంలోని ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా మురుగునీరు సక్రమంగా బయటకు వెళ్లే మార్గం లేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీంతో అటు పాదచారులు, ఇటు వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. గుంతలమయమైన రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ఎక్కడ ఏ ప్రమాదం పొంచి ఉందోనని ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు రోడ్లపై నిలిచి దుర్వాసన వెదజల్లుతుండటంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తూతూమంత్రపు పనులు కాకుండా తుని పట్టణ డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలి

## - : జిల్లా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సురక్షిత తాగునీరు అందించే విధంగా జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళికలు ఉండాలి: 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలని 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వైద్య, విద్యా శాఖ పరిధిలో, వివిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన, తదితర పథకలు, కార్యక్రమాల అమలుపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లతో కలిసి అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 సూత్రాల కార్యక్రమాల ( వికసిత్ భారత్ - స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ) అమలు ఛైర్మెన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి సమీక్ష సమావేశం వివరాలను ఛైర్మెన్ తెలిపారు. ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ మాట్లాడుతూ కేంద్ర పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థంచేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని.. ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలుకావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర సాధన అని, ప్రధానమంత్రి లక్ష్యం అయిన వికసిత్ భారత్ లో భాగస్వామ్యం చేసేందుకు విద్యా - వైద్య రంగాలలో ప్రగతి సాధించాలన్నారు. జిల్లా మానవ వనరుల అభివృద్ధితో స్వర్ణాంధ్రకు బాటలు వేయాలన్నారు. "వికాసిత్ భారత్ రోజ్‌గార్ మరియు ఆజీవిక హామీ మిషన్ (గ్రామీణ) (వీబి --జీ రామ్ జీ )" ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు బాటలుగా వినియోగించాలన్నారు. జిల్లాలో 2019 - 24 మధ్య ఉపాధి హామీ పనుల మెటీరియల్ కాంపోనెంట్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం, నష్టపోయిన నిధులు లెక్కలు సమీక్షించడం జరగగా, లేబర్ వేతనాల వినియోగం మాత్రం పూర్తిగా 100 శాతం సాధించినట్లు లెక్కలు చూపారని, ఇప్పుడు కెవైసీ అప్లై చేస్తే ఎంత మంది తగ్గారు చూసుకోవాలని, నిజమైన వేతనదారులకు న్యాయం చేయడం, పని దినాలు 100 నుండి 125 కు పెంచడం, రైతులకు సకాలంలో కూలీలు అందుబాటులో ఉండడానికి 60 రోజులు మినహాయింపు ఇచ్చిన అనంతరం 125 రోజుల పని దినాలు అంటే మొత్తం 185 రోజులు కూలి దొరికే విధంగా కేంద్ర ప్రభుత్వం "వీబి --జీ రామ్ జీ " తేవడం జరిగిందని, ఈ పథకం క్రింద అత్యధిక నిధులు అనంతపురం జిల్లాకు తేవడానికి ప్రణాళికలు రచించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రతికూల పరిస్థితులున్న 100 జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని, వ్యవసాయం, ఉద్యానవన పంటలు ఉత్పాదకత పెంచడం, సూక్ష్మ బిందు సేద్యం, యంత్రీకరణ, నూనె గింజల పెంపకం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం 277 కోట్లు 2026 - 27 సంవత్సరానికి జిల్లా అధికారులు అంచనా వేసి నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపారని, రాబోయే 6 సంవత్సరాలలో ప్రణాళిక బద్ధంగా ఈ పథకం నిధులు వినియోగించుకుంటే, అనంతపురం జిల్లా వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో అగ్రగామిగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం నుండి 1500 కోట్లకు పైగా సహాయం అందే అవకాశం ఉందన్నారు. పీఎం మాతృవందన యోజన, జననీ సురక్షా యోజన (జేఎస్‌వై), జననీ శిశు సంరక్ష కార్యక్రమం, రాష్ట్రీయ కిషోర్ స్వస్త కార్యక్రమం (ఆర్కేఎస్కే), రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్బీఎస్కే), ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఎన్టీఆర్ వైద్య సేవ, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ భోజన పథకం, పీఎం శ్రీ తదితర పథకాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమలు వేగవంతం కోసం అధికారులు మరింత చొరవ చూపాలన్నారు. జిల్లాలో 19 నుండి 45 సంవత్సరాల వయస్సు వారికి మరియు ముఖ్యంగా 5 నుండి 19 సంవత్సరాల వారికి మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్యం అందించి మందులు అందిస్తూ అనీమియా ముక్త్ భారత్ కోసం అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ క్రింద ప్రతి 15 రోజులకు ఒకసారి ముందస్తు కాన్పులను తగ్గించడానికి స్కాన్లు మరియు రక్త పరీక్షలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారన్నారు. జిల్లాలో 100 శాతం 28,481 ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నా యని.. ఈ సంవత్సరం 1 ఏప్రిల్ 2025 నుంచి 31 మార్చి 2026 వరకు 7,734 మంది ప్రభుత్వ ఆసుపత్రులలో జన్మించిన శిశువులకు సంబంధించిన గర్భిణి స్త్రీలకు పోషక ఆహారం కోసం జననీ సురక్షా యోజన ద్వారా 700 రూపాయిలు మరియు సుఖీభవ ద్వారా 300 రూపాయిలు కలిపి మొత్తం 1000 రూపాయిలు చెప్పున 3,884 మందికి లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ పరిధిలో పెండింగ్ ఉన్న రైతులకు వేగవంతంగా ట్రాన్స్ఫార్మర్లు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య, విద్యా శాఖ పరిధిలో, వివిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన, తదితర పథకలు, కార్యక్రమాల అమలును సమర్థవంతంగా చేపట్టిందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్లను చైర్మన్, జిల్లా కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిహెచ్ఎస్, తదితరులు పాల్గొన్నారు.

# మరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరు

## -త్వరలో ప్రారంభానికి చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురంకు మరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరయింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోగా అందులో హిందూపురంకు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం మంజూరయింది. ఇప్పటికే జూనియర్ సివిల్ న్యాయస్థానంతో పాటు అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానంఎ ఉండగా తాజాగా రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరు అయింది. త్వరలోనే ఈ న్యాయస్థానాన్ని ప్రారంభించేందుకు ఉన్నతాధికారులు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజు రెడ్డి, నాగరాజు, సిద్దు, రాజశేఖర్, జయరాం,గోపాల్ తదితరులు చర్చించారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ భవన సముదాయంలోని మూడవ అంతస్తులో నూతనంగా మంజూరైన న్యాయస్థానాన్ని నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. ఇందుకు అవసరమైన పోడియం, బెంచ్ తదితర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ చూడాల్సి ఉంటుందని న్యాయమూర్తి సూచించారు. కాగా అంతకుముందు స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ నేతృత్వంలో మడకశిరకు చెందిన సీనియర్ న్యాయవాది, స్వాతంత్ర సమరయోధులు మెళవాయి గోవింద రెడ్డి మృతి పట్ల న్యాయవాదులుసంతాపం వ్యక్తం చేశారు. 101 సంవత్సరాలు జీవించిన గోవింద రెడ్డి న్యాయవాదిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

# నిషేధిత పొగాకు ఉత్పత్తులపై తనిఖీలు

## -ఉల్లంఘనదారులకు జరిమానాలు

## -అవగాహన కల్పించిన పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





రాష్ట్ర ఈగల్ ఐజి ఆర్.కే. రవికృష్ణ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో అధికారుల బృందాలు ఈ తనిఖీలను చేపట్టారు. పట్టణంలోని చిన్న మార్కెట్, సత్యనారాయణపేట, బోయ పేట ప్రాంతాల్లో విద్యాసంస్థల సమీపంలో ఉన్న చిన్నపాటి దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో హిందూపురం టూ టౌన్ ఎస్ఐ లింగన్న , జిల్లా ఈగిల్ టీం ఆర్ఎస్ఐ శ్రీహరి,బోయపేట యు.పి.హెచ్.సి వైద్యులు మిజ్బా, జిల్లా పొగాకు నిషేధిత అధికారి శమంతకమణి,మానసిక వైద్యనిపుణురాలు రాణెమ్మ తదితరులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా విద్యాసంస్థల పరిసరాల్లో విక్రయానికి ఉంచిన నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైనీ, సిగరెట్లు ఇతర హానికర ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులకు చట్టపరమైన జరిమానాలు విధించారు.అదేవిధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, దుకాణదారులు, స్థానిక ప్రజలకు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన పరిణామాలు, యువతపై వాటి ప్రతికూల ప్రభావం గురించి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, విద్యాసంస్థల సమీపంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం పూర్తిగా నేరమని, ఇటువంటి చర్యలపై నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలుతీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# చెక్ బౌన్స్ కేసుల్లో ఆరు నెలలు జైలుశిక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చెల్లని చెక్కులకు సంబంధించి రెండు కేసుల్లో నిందితుడు, బద్రి ఫైనాన్స్ నిర్వాహకులు ఎం.ఎన్.ఎస్. మణికు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి రమణయ్య ఆరు నెలల జైలుశిక్ష, రూ. రూ 5 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణానికి చెందిన సరోజా బాయి, పవిత్రల వద్ద మణి రూ.5 లక్షల వంతున అప్పు చేశారు. ఇందుకోసం వారికి చెక్కులను అందజేశారు. అయితే సరోజా బాయి, పవిత్రలు ఆ చెక్కలను బ్యాంకులో డిపాజిట్ చేయగా నగదు లేకపోవడంతో చెల్లకుండా పోయాయి. దీంతో వారిద్దరు సీనియర్ న్యాయవాది సి. రామచంద్రారెడ్డి ద్వారా న్యాయస్థానంలో కేసులు దాఖలు చేశారు. సంబంధిత కేసులు విచారణకు రాగా పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి ఆ రెండు కేసుల్లోనూ ముద్దాయి ఎం.ఎన్.ఎస్. మణికి ఆరు నెలల జైలుశిక్ష, రూ.5 లక్షల వంతున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. కాగా నిందితుడి ఈ తీర్పు పై ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు వెళ్లే నిమిత్తం సస్పెన్షన్ ఆఫ్ సెంటెన్స్ కింద బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయమూర్తి అనుమతించారు.

# ఉద్యోగంలో నైపుణ్యత ప్రదర్శించాలి

## -పాలిటెక్నిక్ లో ఉద్యోగ విజయోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగంలోకి చేరిన తర్వాత అభ్యర్థులు నైపుణ్యత ప్రదర్శించాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ప్రాంగణంలో నియామకాల్లో 87 మంది విద్యార్థినిలు ప్రాంగణ నియామకాలలో వివిధ కంపెనీలకు ఎంపికైనట్టు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణమూర్తి నాయుడు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారంలో ఉద్యోగ విజయోత్సవాలను నిర్వహించారు. కళాశాల ఈసీఈ విభాగం నుండి 50 మంది, సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 20, ఫార్మసి విభాగం నుండి 17 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, దేశభ్యున్నతిలో స్త్రీల ఉద్యోగాల ఆవశ్యకతను, ఉద్యోగం చేసే ప్రదేశాలలో భద్రతకు సంబంధించిన చట్టాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆధునిక సమాజంలో జరుగుతున్న మొబైల్ మోసాల గురించి ఆడపిల్లలు అప్రమత్తతతో ఉండాలని, సామాజిక మాధ్యమాల మాయలో పడకుండా జీవితాలను ఎలా నిలబెట్టుకోవాలో తెలిపారు. కుటుంబ విలువలను కాపాడుకుంటూ అత్యున్నతమైన ఆలోచన సరళి ఎలా పెంపొందించుకోవాలో చక్కటి ఉదాహరణలతో జన రంజకంగా ఉపోద్ఘాటించారు. జాబ్ అచీవర్స్ డే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిఐలు విద్యార్థినులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా, వైయస్ జగన్ పై దిగజారి రాతలు రాయడం శోచనీయం

## -రాధాకృష్ణపై పోలీస్ స్టేషన్ లో వైకాపా ఫిర్యాదు


ప్రజాభూమి, హిందూపురం టౌన్



దేశ చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా లేనివిధంగా ఓ పత్రిక కు సంబంధించిన అధినేత రాధాకృష్ణ కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీని ఉద్దేశించి నీచ, నికృష్టమైన భాషతో దూషించడం తగదని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. రాధాకృష్ణ చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగా మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా గురువారం స్థానిక వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా పోలీస్ స్టేషన్ చేరుకొని రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, తన టీవీ ఛానల్ లో రాధాకృష్ణ వైకాపా నాయకులు, కార్యకర్తలను వెన్నుముక లేని బ్యాచ్ గా అభివర్ణించడం తగదన్నారు. అలాగే ఏవైనా అసంబద్ధమైన వ్యాఖ్యలను కూడా అందంగా నమ్మే వ్యక్తులుగా చూపించారని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత అవమానకరంగా, సామాజికంగా అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయడం చాలా దారుణమని వాపోయారు. రాధాకృష్ణ పై వెంటనే కేసు నమోదు చేసిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మండల, టౌన్ కన్వీనర్లు, ఎంపీపిలు జెడ్పిటిసిలు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు ఇన్చార్జ్ లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు, గ్రామ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు,పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిలబడే జర్నలిజమే నిజమైన విలువ -- స్వార్థపూరిత రాతలు తాత్కాలికమే: పి. రవికుమార్.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని హిందూ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పి. రవికుమార్ పేర్కొన్నారు. స్వార్థపూరిత రాతలు, వ్యక్తుల పొగడ్తల కోసం చేసే వార్తలు తాత్కాలిక ప్రభావమే చూపుతాయని, కానీ ప్రజల సమస్యలను ప్రతిబింబించే నిజాయితీ గల జర్నలిజమే శాశ్వతంగా నిలుస్తుందని అన్నారు.రాజ్యాంగం జర్నలిస్టులకు ఇచ్చిన హోదా ఎంతో మహోన్నతమైనదని, గౌరవప్రదమైనదని గుర్తు చేశారు. ఆ విలువలను కాపాడటం ప్రతి జర్నలిస్టు కర్తవ్యమని తెలిపారు. మనసును చంపుకుని, విలువలు లేకుండా ప్రచురించే ప్రతి మాట చివరకు వ్యక్తిత్వాన్ని, నమ్మకాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు.నిజాయితీ, బాధ్యతతో కూడిన జర్నలిజం ద్వారానే ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చని, ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పి. రవికుమార్ స్పష్టం చేశారు.

# పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి --గోడ పత్రికల ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో 23వ తేదీ వరకు నిర్వహించే 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిడిపిఓ సుధా వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఇందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం సిడిపిఓ సుధా వరలక్ష్మి మాట్లాడుతూ, తల్లి బిడ్డలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే పోషణపక్వాడ కార్యక్రమం గురించి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. తల్లి, బిడ్డ పోషణ తో పాటు జంక్ ఫుడ్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించాలని సూచించారు. పిల్లలు మొబైల్ స్క్రీన్ కు దూరంగా ఉండే విధంగా ఆటపాటలకు దగ్గర అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో లబ్ధిదారులను భాగస్వామ్యం చేసుకొని ఈ కార్యక్రమం చేపట్టాలని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అనిత, సరస్వతితో పాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ప్రాణం పోసిన వైద్యుడు

## -ప్రభుత్వాసుపత్రిలో మెరుగుపడుతున్న వైద్య సేవలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్రమక్రమంగా వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి. ఈ నెల 1వ తేదీన లేపాక్షి మండలం కొండూరు గ్రామానికి చెందిన గురుమూర్తి, అమరావతి దంపతుల కుమార్తె పావని (15) తీవ్ర ఆయాసం, చాతి నొప్పితో హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. పరిశీలన చేసిన వైద్యులు ఆఫ్తాబ్ పావనిని ఆసు పత్రిలో అడ్మిట్ చేసుకుని అన్ని పరీక్షలను నిర్వహించారు. చివరకు రెండు గ్రాముల రక్తం ఉండడంతోనే ఈ సమస్యలు వస్తున్నాయని వైద్యులు నిర్ధారించారు. వెంటనే వైద్య సేవలను అందిస్తూ, రోజు మార్చి రోజు మూడు పాకెట్ల రక్తాన్ని పావని కి ఎక్కించారు. దీంతో ఆమె ఆరోగ్యం కుదటపడింది. ఈ విషయంపై గురువారం వైద్యులు ఆఫ్తాబ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని, ప్రజలందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి నిదర్శనం ప్రాణాపాయ స్థితిలో ఉన్న పావని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వెంటనే వైద్య పరీక్షలను నిర్వహించి నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిందన్నారు. నవజాత శిశువు వార్డులో 700 గ్రాములు ఉన్న చిన్నారులకు సైతం అడ్మిట్ చేసుకుని అప్పుడే పుట్టిన శిశువులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వాసుపత్రిలో అధునాతన సౌకర్యాలతో కూడిన వైద్య పరికరాలను ఏర్పాటు చేయడంతో ప్రాణాపాయ స్థితిలో వస్తున్న వారందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందించి వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుతున్నామని వివరించారు. పట్టణ వాసులతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదే సందర్భంగా పావని తల్లిదండ్రులు తమ పాపకు ప్రాణం పోసిన వైద్యులు ఆఫ్తాబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పి ఎస్ హెచ్ ఎం ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## - ఏ పి పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (పి ఎస్ హెచ్ ఎం) ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఏ పి పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు జి.మురళి డిమాండ్ చేశారు.నారాయణవరం మండలం కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి కోదండ నాయుడుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్‌లుగా బదిలీ చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ బదిలీల్లో పి ఎస్ హెచ్ఎం లకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న పి ఎస్ హెచ్ ఎం లకు ప్రత్యేక డైస్ కోడ్ ఇవ్వాలని, పిఎస్ హెచ్ఎం లకు జాబ్ చార్ట్ ప్రకటించాలని కోరారు 2010 సంవత్సరం ముందు ఉపాధ్యాయులుగా చేరిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.టి ఐ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.మండల విద్యా శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వినతిచేశారు. అనంతరం ఏపీ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను నారాయణవరం మండల విద్యాశాఖాధికారి కోదండ నాయుడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పి ఎస్ హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతన్నలు.

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలో కేబుల్ వైర్ దొంగతనాలు మితిమీరిపోతున్నాయి. అసలే వేసవికాలం బోరు బావులలో తక్కువగా ఉన్న నీరు, నీరు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేబుల్ వైర్ దొంగలు రెచ్చిపోతున్నారు. పట్టపగలే దొంగతనాలు చేస్తున్నంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఒక్క రోజులోనే చదువుల విష్ణు కుమార్ రెడ్డి, బి ప్రదీప్ రెడ్డి, నల్ల జోగి రెడ్డి గారి లక్ష్మీనారాయణ రెడ్డి, పెద్దయలకు సంబంధించి బోరుబావుల వద్ద ఉన్న కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించడం జరిగినది. వరుస దొంగతనాలతో సాగుకు ఆటంకం కలుగుతుందని ఇప్పటికైనా పోలీసులు దొంగతనాలు జరగకుండా అరికట్టాలని రైతులు కోరుకుంటున్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య

శుక్రవారం 10 ఏప్రిల్ 2026

# పాత కక్షలతో న్యాయవాది దారుణ హత్య: ఐదుగురు నిందితుల అరెస్ట్

## పథకం ప్రకారం ఇంటిపై దాడి చేసి రాళ్లతో మోది హత్య -పరారీలో మరో నిందితుడు.. ట్రాక్టర్లు, బైకులు స్వాధీనం

ప్రజభూమి :కంభంవారిపల్లి

రాయచోటిలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి గ్రామంలో ఆధిపత్య పోరు, పాత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం ఓ న్యాయవాదిని అతి దారుణంగా హత్య చేసిన ఉదంతంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు లిఅన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ వెల్లడించారు. గురువారం రాయచోటిలోని పాస్‌పోర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసు వివరాలను మీడియాకు వివరించారు.



హత్యకు దారితీసిన కారణాలు:

కేవీ పల్లి మండలం పాత వడ్డేపల్లి గ్రామం కు చెందిన లాయర్ పూజారి యల్లయ్యకు, అదే గ్రామానికి చెందిన నిందితులకు మధ్య గత కొంతకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. యల్లయ్య తన హోదాను అడ్డుపెట్టుకుని తమను తక్కువ చేసి చూస్తున్నాడని, పాత కేసుల ప్రస్తావన తెస్తూ గ్రామస్థుల ముందు అవమానిస్తున్నాడని నిందితులు కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన యల్లయ్య ఇంటి ముందు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయంలో జరిగిన ఘర్షణ హత్యకు తక్షణ కారణమైంది.

ముందస్తు పథకం ప్రకారం దాడి:

హత్య చేయాలనే ఉద్దేశంతో నిందితులంతా కడప-పీలేరు రహదారిలోని మఠంపల్లి క్రాస్ వద్ద సమావేశమై స్కెచ్ వేశారు. పథకం ప్రకారం యల్లయ్య ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా ట్రాక్టర్లను నిలిపి దిగ్బంధనం చేశారు. రాత్రి 11 గంటల సమయంలో ఇంటిపై దాడి చేసి, అడ్డువచ్చిన యల్లయ్య తల్లిదండ్రులను బయటకు లాగి కొట్టారు. అనంతరం యల్లయ్యను పట్టుకుని, కదలకుండా చేతులు కాళ్లు నొక్కిపెట్టి పెద్ద బండరాళ్లతో తలపై బలంగా మోది ప్రాణాలు తీశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన యల్లయ్య తల్లిదండ్రులు ప్రస్తుతం తిరుపతిలో చికిత్స పొందుతున్నారు. అరెస్ట్ వివరాలు - స్వాధీనం చేసుకున్న సొత్తు: ఎస్పీ గారి ఆదేశాల మేరకు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో, కలకడ సీఐ లక్ష్మన్న బృందం గురువారం (ఏప్రిల్ 9) ఉదయం గడి క్రాస్ బస్ స్టాప్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయిన వారు:

1. కుంచెపు శ్రీనివాసులు (39)
2. కుంచెపు మోహన్ బాబు (27)
3. కుంచెపు పురుషోత్తం (28)
4. పూజారి శంకరయ్య (26)
5. బండి శివ (35)

(మరో నిందితుడు కుంచెపు నాగేశ్వర్ పరారీలో ఉన్నాడు)

నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన రెండు బండరాళ్లు, 5 కట్టెలు, రెండు మోటార్ సైకిళ్లు మరియు రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు బృందానికి అభినందనలు:

కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకున్న రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, కలకడ సీఐ లక్ష్మన్న, కేవీ పల్లి ఎస్ఐ శివకుమార్, కలకడ ఎస్ఐ రామాంజనేయులు మరియు సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో వ్యక్తిగత కక్షలతో దాడులకు పాల్పడే వారికి స్థానం లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# స్త్రీ మూర్తులను పూజించే భారతదేశంలో రాధాకృష్ణ లాంటి వ్యక్తులు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరం

- మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం..
- మదనపల్లె టూ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు..



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ పైన విషం చిమ్ముతూ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మదనపల్లె టూ టౌన్ పోలీసులకు నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో వైయస్సార్ సిపి నాయకులు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ సిపి అదిష్టనం ఆదేశాల మేరకు మదనపల్లె టూ టౌన్ పోలీసులకు ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ పైన చర్యలు కోరుతూ పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశం పవిత్రమైన నేల ఆడవారిని పూజించే సంస్కరం వుంది, కొంత మంది రాధాకృష్ణ లాంటి దుష్ట శక్తులు ఆడవారిని కించపరిచే విధంగా మాట్లాడటం శోచనీయం అన్నారు. మీ పేరులోని రాధ అని స్త్రీ మూర్తి పేరు వుంది, మీరే ఈ విధంగా కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గు చేటు అని విమర్శలు గుప్పించారు. టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు చూస్తే అలా, ఈయన ఇలా వీరికి సిఎం చంద్రబాబునాయుడు వెనక్కి వేసుకుని రావడం దురదృష్టకరం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన భారతీయ సంస్కృతిలో ఇలా కించపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని విమర్శలు గుప్పించారు. జర్నలిజం ముసుగులో ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ మహిళలను కించపరిచే విధంగా రాతలు రాయడం, వ్యాఖ్యలు చేయడం, దానికి చంద్రబాబునాయుడు సపోర్ట్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలలో మహిళల పట్ల పూర్తి అగౌరవం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తన వైఖరిని మార్చుకుని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ప్రజంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆంధ్రజ్యోతి పత్రికను ప్రజలంతా బహిష్కరించాలని, వైయస్సార్ సిపి శ్రేణులు అంతా ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఏబిఎన్ ఛానల్ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ మనుజ రెడ్డి, ఎస్ఈసి మెంబర్ షమీమ్ అస్లాం, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు డి. హర్షవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్ రఘునాథ రెడ్డి, ఎన్. మస్తాన్ ఖాన్, శీలం రమేష్, నరసింహులు, సురేంద్ర, లియాఖత్ ఖాన్, ఇర్ఫాన్, డిజిటల్ కో ఆర్డినేటర్ యాసిన్, కృష్ణరెడ్డి, జబి, నవాజ్, నాగరాజ రెడ్డి, మహేశ్, ఆవుల సోమశేఖర్ రెడ్డి, ఆవుల మల్లికార్జున, చంద్రశేఖర్, మజ్జిగ కేశవ యాదవ్, చెన్న కృష్ణ, శంకర్ నాయక్, మాలెపాడు చలపతి , శ్రీనివాసులు, వడిగల శ్రీకాంత్ రెడ్డి, చరణ్, నజీర్, శారద రెడ్డి, నాగమణి, అపర్ణ, మేరీ, వినుతా బాయి, మంజుల, లలితమ్మ, మహేశ్, వివిధ మండలాల పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతర బోనాలతో మహిళల సందడి



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని నేకనాపురం గ్రామం ఎస్సీ కాలనీలో వెలసిన గంగమ్మ అమ్మవారి జాతర గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పసుపు కుంకుమలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏటా నిర్వహించే ఈ జాతరలో మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ నివాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అనంతపురం రాక

### కాంగ్రెస్ పార్టీ కడవ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



ప్రజా భూమి, కడప సిటీ :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీశుక్రవారం నుంచి మూడు రోజులు పాటు సిపిఐ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అనంతపురం జిల్లాలో చేపడుతున్న పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ యాత్రకు సంఘీభావంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఈనెల 10వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు పాదయాత్రలో పాల్గొని ఉపాధి హామీ చట్టం ప్రాముఖ్యతనుప్రజలకువివరిస్తూ చట్టాన్ని యధావిధిగా కొనసాగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్చేయనున్నారు.ఈనేపద్యంలోవైయస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఈ పాదయాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

# తాగునీటి అంతరాయం

### - పైపు లైన్ మరమ్మత్తులతో సరఫరా పునరుద్ధరణ

### - జనసేన పార్టీ నేత పోతిరెడ్డి చలపతి



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో తాగునీటి సరఫరా అంతరాయం కలిగిందని మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నేత పోతిరెడ్డి చలపతి తెలిపారు. పాపాగ్ని నది నుండి గ్రామానికి వచ్చే తాగునీటి పైపు లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, తక్షణ స్పందన లభించలేదని తెలిపారు. దీనితో పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు, తన ఆధ్వర్యంలో వర్కర్ల ద్వారా పనులు నిర్వహించబడినట్లు తెలిపారు. మరమ్మత్తులు పూర్తికావడంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని పోతిరెడ్డి చలపతి వెల్లడించారు.

# పురోభివృద్ధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### - అకాడమిక్ ఆడిట్‌లో మెరుగైన ప్రతిభ - ఏ గ్రేడ్‌పై అధ్యాపకుల హర్షం



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ఆడిట్ నిర్వహించబడింది. ఈ ఆడిట్‌ను డాక్టర్ వెంకట్రావు, చిన్న రాయుడు ల ఆధ్వర్యంలో చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. ఆడిట్ బృందం కళాశాలలోని అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించి, విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించింది. కళాశాల అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తున్నదని, కొన్ని విభాగాల్లో మరింత అభివృద్ధి అవసరమని సూచించింది. అకాడమిక్ ఆడిట్‌లో కళాశాలకు ఏ గ్రేడ్ కేటాయించడంపై అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యా నాణ్యతను మరింత పెంపొందించేందుకు కృషి కొనసాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కె. సతీష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.బి. రామకృష్ణతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల ప్రాణాలకు కొండంత అండ

### తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని 48 మంది బాధితులకు మంజూరైన రూ. 68,99,628/- (అరవై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎని మిది రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తుంగభద్ర ప్రాజెక్టు హెచ్ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా అండగా నిలుస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి సిఫార్సుతో బాధితులకు ఈ ఆర్థిక సాయం అందిందని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. తమకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు కి, బీటెక్ రవి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లనీటి చలివేంద్రాలను ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలో ని పాత బస్టాండ్ వైయస్సార్ సర్కిల్, పార్నపల్లి బస్టాండు లలో ఏర్పాటు చేసిన చల్లనీటి చలివేం ద్రాలను గురువారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, పులివెందుల వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎంపీ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల, ప్రయాణికుల దాహార్తి తీర్చేందు కే చల్ల నీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండు వేసవిలో ప్రయాణికులకు ఈ చల్లటి నీరు దప్పిక తీర్చి కొద్దిపాటి ఉపశమనం కలిగిస్తుంది అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పద్మనాభ రెడ్డి, చెన్నూరు కార్తీక్, రవి కుమార్, సోపాల వీర, రసూల్,కొమెర నాగరాజు, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గ వంక పైన ఉన్న బ్రిడ్జిలపై ఫినిషింగ్ ఏర్పాట్లు

### - మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర



ప్రజా భూమి, కడపకి

గురువారం మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్‌లో భాగంగా నేడు బుగ్గ వంకలోకి ప్రజలు నేరుగా చెత్తాచెదారం వేయకుండా బుగ్గ వంక పై ఉన్న బ్రిడ్జిలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేచే సదుపాయాల వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.కడప నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను సందర్శించి, వాటి నిర్వహణ, పరిశుభ్రత అందిస్తున్న సౌకర్యాలపై తనిఖీ నిర్వహించారు. టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. నగరంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే సహించేది లేదు

### మాజీ డిప్యూటీ సీఎం, ఎస్. బి. అంజాద్ భాష

### సి ఇ సి సభ్యులు కే.సురేష్ బాబు



ప్రజా భూమి, కడప సిటీ :

కడప నగరంలోని 48వ డివిజన్ ఏఎస్ఆర్ నగర్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టిడిపి గూండాలు దాడికి తెగ వడ్డారు.ఈ దాడిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేశవ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష,సీ ఇ సీ సభ్యులు కే. సురేష్ బాబు గాయపడిన కేశవ నివాసానికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. దాడులు, బెదిరింపులు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిని వదిలేది లేదు అని హెచ్చరించారు.దాడి చేసిన వారిపైచర్యలుతీసుకోవాల్సిన పోలీసులు,గాయపడిన బాధితులనే వేధించడం దారుణమని మండిపడ్డారు. కడప నగరంలో సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రజల భద్రతనుకాపాడటంలో విఫలమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి కఠినముగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ సి సభ్యులు యానాదయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, ఈస్ట్ జోన్ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఎల్లారెడ్డి, రాజేష్, కృష్ణమాచార్యులు, కృష్ణ, శ్రీరాములు, మహిళా నాయకురాలు కుమారి తదితరులు ఉన్నారు.

# చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### కార్మికుల నుండి వినతులు స్వీకరిస్తున్న ఏడిఓ



ప్రజాభూమి, సిద్దవటం: ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు దిశగా ముందడుగు పడింది. ఈ పథకానికి సంబంధించిన నమోదు ప్రక్రియను సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ సచివాలయం-2 లో గురువారం అధికారికంగా ప్రారంభించారు. చేనేత జౌళి శాఖ ఏడీఓ వనిత ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక చేనేత సహకార, సొసైటీ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. పథకానికి అర్హులైన చేనేత కార్మికుల నుంచి అవసరమైన దరఖాస్తులు మరియు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఏడీఓ వనిత స్వయంగా సేకరించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఓ వనిత మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి వచ్చే నెల నుంచే ఈ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియ అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, సాంకేతిక కారణాల వల్ల లేదా ఇతర కారణాల వల్ల ఇప్పుడు దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె హామీ ఇచ్చారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఈ పథకం ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తుందని స్థానిక చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ అధ్యక్షులు శ్రీరాందాసు వెంకట్, జింకా శ్రీను, చీరాల సుబ్బారాయుడు, మునగపాటి సుబ్బరాయుడు, చేనేత సంఘాల నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# శీతల గంగమ్మ అమ్మవారికి వైభవంగా పూజలు

### పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ, పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముద్దలు చాటింపు సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయం వద్దకు చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో అంబలిని తయారుచేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఎండల తీవ్రత దృష్ట్యా ఆలయానికి వచ్చిన భక్తులకు గ్రామస్తులు చల్లను పంపిణీ చేశారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగుండాలని గ్రామ పెద్దలు, భక్తులు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు


## రాష్ట్ర ఎస్సీ కమిషన్ జవహర్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



రాష్ట్ర ఎస్సీ కమిషనర్ జవహర్ తిరుపతికి గురువారం విచ్చేసిన సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్సీ కమిషనర్ జవహర్ లతో కలిసి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

## గడ్డం పద్మనాభయ్య మృతికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



చంద్రగిరి మండలం బుచ్చినాయుడుపల్లి పంచాయతీ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు బుచ్చిబాబు మేనమామ గడ్డం పద్మనాభయ్య ఆకస్మికంగా మృతి



చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం ఆ ఇంటికి వెళ్లి పద్మనాభయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మట్టిరెడ్డి నవీన్‌రెడ్డిలు వున్నారు.

## తిమ్మనాయుడుపాలెం సింగిల్ విండో చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారం: ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిమ్మనాయుడుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) నూతన చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి



పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .మాట్లాడుతూ: ముఖ్యమంత్రి నాయకత్వంలో రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు అన్ని వేళలా అండగా ఉంటున్నామని, సింగిల్ విండోల ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రైతు రాజు కావాలన్నదే మన లక్ష్యం, సహకార సంఘాలు కేవలం రుణాలకే పరిమితం కాకుండా, రైతులకు అవసరమైన ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించే కేంద్రాలుగా మారాలని ఆకాంక్షించారు. తిమ్మనాయుడుపాలెం సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముద్దిరెడ్డి నరేష్ రెడ్డి కి మరియు సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన పాలకవర్గం రాజకీయాలకు అతీతంగా, అర్హులైన ప్రతి రైతుకు సేవలందించాలని, సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనపాక లక్ష్మీ, ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, జిల్లా సింగిల్ విండో చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, తెదేపా నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, ఆర్ సి మునికృష్ణ, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సిల్వర్ సిజర్స్ అఫోర్డబుల్ మెన్స్ సెలూన్‌ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



మంగళం క్వార్టర్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిల్వర్ సిజర్స్ అఫోర్డబుల్ మెన్స్ సెలూన్ ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్



తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా సెలూన్ నిర్వాహకులు తుడా చైర్మన్ కి ఘన స్వాగతం పలికి, వారి చేతుల మీదుగా తమ సంస్థ ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెలూన్ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర ఆహ్వాన పత్రిక అందుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, గ్రామదేవత శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న నేపథ్యంలో, తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసింది.గురువారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కలిసిన ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.లిఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత

### అన్న క్యాంటీన్ -- ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందడుగు అనే పోస్టర్ ను విడుదల

### -మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

### -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యతని,మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందడుగు అనే పోస్టర్ ను జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ విడుదల చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని సూచించారు.ప్రజలు సులభంగా విరాళాలు అందించేందుకు క్యూ ఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, అందరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.పేదలు, కార్మికులు, అవసరమైన ప్రతి ఒక్కరికీ తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ కార్యక్రమంను ప్రజలు విస్తృతంగా ఆదరించాలన్నారు. "ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది లబ్ధిదారులు లాభపడుతున్నారు. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ కార్యక్రమం ద్వారా ఆకలి సమస్యను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని, ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అన్నారు.

# సత్యవేడు నియోజకవర్గంలోని దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఆదేశాలిచ్చి దళితులకు న్యాయం చేయాలి
- ఇల్లులేని ఎస్సీలకు ఇంటిపట్టాలు ఇప్పించండి
- ఎస్సీ, ఎస్టీ కాలనీలకు స్మశానం, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలి
- ఏపీ ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ కు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి
- ఏపీ ఎస్సీ కమీషన్ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన జడ్పీటీసీ కోనేటి సుమన్







ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు నియోజకవర్గం లో దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఇల్లు లేని ఎస్సీ లకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని ఏపీ ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.గురువారం తిరుపతి కి విచ్చేసిన ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ కు నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో బుచ్చి నాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం మండలాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో దళితులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులు ఎత్తివేసి దళితులకు న్యాయం చేసే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సూచించి బాదితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ కు మెమోరాండం సమర్పించారు. అలాగే ఇల్లు లేని ఎస్సీ లకు ఇంటిపట్టాలు పంపిణీ చేయడంతో పాటు ఎన్టీఆర్ గృహ కల్ప పథకం కింద పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీలకు స్మశానం, రోడ్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ మేరకు ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ కు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు.తన వినతులకు ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# ఏ బి ఎన్.రాధాకృష్ణా నాలుక దగ్గర పెట్టుకుని రాతలు రాయి...పేపర్, ఛానల్ ఉన్నాయి కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



ఆంధ్రజ్యోతి--ఏ బి ఎన్.లో "కొత్త పలుకు" కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి .,పార్టీ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఏ బి ఎన్ రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . వైఎస్ఆర్సిపి శ్రేణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ దేశంలో, ఈ రాష్ట్రంలోఎక్కడా లేనిది ఈరోజు అన్యాయం ఏంటంటే... ఈరోజు ఏ బి ఎన్ రాధాకృష్ణ .మా పెళ్ళాలని చెల్లెళ్లుగా పెళ్ళిళ్ళు చేస్తారు అంటే ఈరోజు రాజకీయ నాయకులే కాదు, రాష్ట్రంలో జగనన్న వెంట ఉన్న మహిళలు అందరినీ తప్పుగా మాట్లాడాడు.ఈరోజు హిందువులు ఉన్నారు, క్రిస్టియన్లు ఉన్నారు, ముస్లింలు అందరూ ఉన్నారు, అందరూ ఒకటిగానే ఉన్నాం. ఈరోజు చెల్లెళ్లు పెళ్లి చేసుకుంటున్నారని ఏబిఎన్ రాధాకృష్ణ కొత్త మతం ఏమైనా పెడుతున్నాడా? ఏబిఎన్ వాళ్ళే కొత్త మతం ఏమైనా పెడుతున్నారా? ఎక్కడైనా ఉందా ఈ సంప్రదాయం? ఆంధ్రప్రదేశ్ అంతా అరాచకం అయిపోయింది.ఇది మంచి పద్ధతి కాదు ఏబిఎన్ రాధాకృష్ణకి చెప్తా ఉన్నాను, ఇంకొక్కసారి మర్యాదగా మాట్లాడండి. ఒక లేడీ దగ్గర మా పెళ్ళాలంతా కూడా చెల్లెళ్లు





అయితే ఏందిరా ఆ మాట ? ఏంది ఆ మాట? ఇది సంప్రదాయం కాదు, ఇది మంచి పద్ధతి కాదు. కనీసం మహిళా లోకానికి ఈరోజు చెప్తా ఉన్నా,ఎవరు తప్పు చేసినా శిక్ష మటుకు అనుభవించాల్సిందే.నాలుక అదుపులో పెట్టుకోమని ఏబిఎన్ రాధాకృష్ణకి మరొక సారి చెప్తున.మా వైఎస్సార్ పార్టీ మా జగన్ మోహన్ రెడ్డి .నేర్పించిన సంప్రదాయం తప్పుగా మాట్లాడొద్దు అని చెప్పారు. అందుకే మేము తప్పుగా కూడా మాట్లాడటంలే. కనీసం సారీ కూడా చెప్పలా,వెయిట్ చేస్తున్నాం, ఇంకా గర్వంగా రాస్తా ఉన్నారు ఏ బి ఎన్.లోకాబట్టి దీన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా లోకం అంతా కూడా ఖండిస్తుంది. దీనిపై ఇమ్మీడియట్‌గా పోలీస్ స్టేషన్‌లో మేము కేసి ఇచ్చాం, కనీసం సైన్ కూడా పెట్టలే, రిసీవ్డ్ కాపీ కూడా ఇవ్వలేదు. కాబట్టి చూడండి ప్రజలారా మన జగనన్న గవర్నమెంట్ ఉన్నప్పుడు తెలుగుదేశం వాళ్ళు ప్రతి పార్టీ వాళ్లు వచ్చేవారు. ఏ గవర్నమెంట్ ఉన్నప్పుడు అన్ని పార్టీలు లోపల కూర్చునేవాళ్ళు. ఇప్పుడు వైఎస్సార్ పార్టీ స్టేషన్‌కి రాకూడదు అర్జీలు ఇవ్వకూడదని కొత్త సంప్రదాయానికి తెర తీశారు. కాబట్టి దీని మీద ఇమ్మీడియట్‌గా ఎవరైతే ఉన్నారో పోలీస్ శాఖ ఎస్పీ కావచ్చు, డిఐజీ కావచ్చు మేము కంప్లైంట్ ఇచ్చాం దానిమీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,కొగిలి సుబ్రహ్మణ్యం, కిషోర్ రెడ్డి, పటాన్ ఫరీద్,మున్నా రాయల్,కంట ఉదయ్ కుమార్,శ్రీవారి సురేష్, కోళ్లూరు హరి నాయుడు,కంచి గురవయ్య, ముని కృష్ణారెడ్డి, రంగయ్య, సాగిరాభి, షర్మిల ఠాగూర్, మనీ నాయుడు, నాగార్జున,చింత రాజేంద్ర, షబ్బీరుల్లా, గఫూర్,జూమ్లేష,జిలాని, శంకర్, కొట్టే సర్వనా, సురేంద్ర యాదవ్,ఆర్కార్డు శేఖర్, మెహబూబ్ భాష,అస్లాం, షరీఫ్,ఫిరోజ్,సాధిక్,కామి వెంకటేశ్వర్లు,అట్ల రమేష్,బావాజీ, యానాదయ్య, జయ కృష్ణారెడ్డి,జీవీకే రెడ్డి,నారాయణ,సాయి,ప్రసాద్ యాదవ్, పులిగుండ ఈశ్వరయ్య, మస్తానయ్య, గురునాథ్ రెడ్డి, శివకుమార్ రెడ్డి,శివ కుమార్, జానకిరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యం -: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



గత వైసిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కావలసింది స్వీట్లు, శావరీలు, చీరలు కాదు.... చదువుకున్న యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానంతో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అకుంఠిత దీక్ష , యువ



నాయకుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షతో ముందుకు వెళుతున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాల కల్పనకు కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు జాబ్ మేళా కార్యక్రమాన్ని అధికారులు. ఎమ్మెల్యే గారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొంటున్నారు. మీ భవిష్యత్తును పొందండి... ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఉద్యోగ అవకాశాల కోసం వచ్చిన వారికి



విశేష స్పందన లభించిందన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని , స్కిల్ డెవలప్మెంట్ చొరవతో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి విద్యార్హతను బట్టి తగిన ఉద్యోగాన్ని ఎంచుకొని మంచి భోజనం, త్రాగునీరు వసతులు కల్పించినారు. వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి కొన్ని సూచనలు సలహాలు చేసినారు. జాబ్ మేళాలో పాల్గొని ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే నియామక పత్రాలను అందించారు. ఈ జాబ్ మేళాలు ఇంతటితో ఆగవు.... మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తాం... నిరుద్యోగ యువత లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా... ఇది నా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14, 15 ,16 వ తేదీల్లో శ్రీ శతచండీ మహా యాగం

### 40 మంది శ్రీ చండీ ఉపాసకులచే శ్రీ శత చండి మహా యాగ కార్యక్రమం - భక్తులందరికీ ఆహ్వానం -:ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయా పురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ఆవరణంలో శ్రీ మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా ఈనెల 14 ,15, 16వ తేదీ లలో మూడు రోజులపాటు శ్రీ శతచండీ మహాయాగం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యంశర్మ తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే శ్రీ శత చండీ మహాయాగంలో భాగంగా మొదటి రోజు గణపతి హోమం, గోపూజ, శ్రీ శనీశ్వర స్వామికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు. ముఖ్యంగా ప్రముఖ శివ క్షేత్రాలు కాశి, తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాల నుంచి 40 మంది శ్రీ చండి మాత ఉపాసకులచే శ్రీ శత చండి మహా యాగం అత్యంత వైభవంగా, ఆగమశాస్త్రం ప్రకారం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి మహా యాగంలో పాల్గొని, ఆరోగ్యం ,ఐశ్వర్యం ,విజయం వారి కుటుంబాలకు కలిగేలా పూజలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ మహా యాగంలో పాల్గొని అమ్మవారి కృపకి పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ శత చండీ కరపత్రాలను శిష్య బృందంతో కలిసి ఉంగరాల శ్రీ సుబ్రహ్మణ్య శర్మ దంపతులు ఆవిష్కరించారు. మహా యాగానికి విచ్చేసే భక్తులందరికీ నిరంతర అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడిని ఖండించిన గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసిపి దాడి ఏబీఎన్ రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి. చేసినటువంటి వ్యాఖ్యలపై ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి. ఈరోజు తన కార్యాలయంలో గురువారెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసిపి అల్లరి మూకలు దాడి చేయడం కార్యాలయం ముందు ధర్నా చేయడం అదేవిధంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి . మాట్లాడుతూ ఏబీఎన్ రాధాకృష్ణని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కేసులు పెట్టి ప్రతి పోలీస్ స్టేషన్లకు కక్షగట్టి తిప్పిస్తాం అదేవిధంగా ఏబీఎన్ ఛానల్ ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మొదటి సంతకం పెట్టి పత్రికను మీడియాని క్లోజ్ చేస్తానని చెప్పడం చాలా దారుణం తీవ్రంగా ఖండిస్తున్నాం జగన్మోహన్ రెడ్డి . ప్రజల ఓట్లతో ఎన్నికల లో అధికారంలోకి వస్తే ప్రజలకి ఉపయోగపడే పనులకు మొదటి సంతకం చేస్తానంటే పద్ధతిగా ఉంటుంది గాని మరి వారు ఒక మీడియా అధినేతని కేసులు పెట్టి తిప్పుతాననడం ఆ మీడియాని క్లోజ్ చేపిస్తానని చెప్పడాన్ని వారి యొక్క సైకో మనస్తత్వానికి వారి యొక్క కక్ష సాధింపు ద్వారనికి విధ్వంసకర విధానాలకు నిదర్శనం అన్నారు అమరావతి రాజధాని ఏకైక రాజధాని పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి శాసనము చేసి తెలుగు ప్రజలకు ఒక వరం లాగా ఇచ్చినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ఆశీస్సులతో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . సహకారంతో మరి అమరావతి చట్టబద్ధమైన రాజధానిగా రూపుదిద్దుకుంటుంటే హర్షం వ్యక్తం చేయాల్సింది పోయి స్వాగతించాల్సింది పోయి ఈరోజు జగన్మోహన్ రెడ్డి దుర్బుద్ధితో వ్యవహరిస్తూ వారి పార్లమెంటు సభ్యులు ఉభయ సభల్లో ఆ బిల్లును చర్చ జరుగుతున్న సందర్భంలో వాకౌట్ చేయడం వారి యొక్క ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని వారు వారు పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందన్నారు అదే విధంగా వారు గతంలో మూడు రాజధానులు పేరుతో మూడుముక్కలాటాడి ప్రజలను ఇబ్బంది పెట్టి 19 24 మధ్య ప్రజలు నైవంచనకు గురి చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అదేవిధంగా వారు 19 24 మధ్య ఎక్కడ ఒక ఇటుక పెట్టి మూడు రాజధానిలో ఒక భవనం కట్టకుండా మరి గతంలో 14 19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయకత్వం మీద నమ్మకంతో 33000 ఎకరాలు 29 వేల మంది రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా అందజేసి అక్కడ కట్టినటువంటి సచివాలయం అసెంబ్లీ శాసనమండలి హైకోర్టు నిర్మించింది వాస్తవం కాదా అది చంద్రబాబు నాయుడు .ప్రభుత్వంలో కాదని జగన్మోహన్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు మరి వాటిని జగన్మోహన్ రెడ్డి గ్రాఫిక్స్ అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తూ మరి అటువంటి భవనాలు నుండే కదా మీరు ఐదేళ్లపాటు పరిపాలన చేసింది వాస్తవం కాదని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నామన్నారు ఈరోజు జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం విజయవాడ గుంటూరు మధ్య మావిగన్ అనే పేరుతో రాజధాని నిర్మిస్తే బాగుంటుందని మీడియా ముందు పత్రికకు ముందు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ జగన్మోహన్ రెడ్డి కి ఇసువంతైన సిగ్గు అనేది ఉందా అని ప్రజలంతా చర్చించుకుంటున్నారని సూటిగా ప్రశ్నిస్తూ మావి గన్ అని పేరు పెట్టి జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రాంతాల మధ్య కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ఆలోచనలని చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం అదేవిధంగా మావి గన్ అనే దానిపై ఏబీఎన్ రాధాకృష్ణ . ఒక సదుద్దేశంతో ఒక విశ్లేషణ చేస్తే మరి జగన్మోహన్ రెడ్డి తప్పుల్ని ఎత్తిచూపితే జీర్ణించుకోలేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి తన కార్యకర్తలు నాయకులు ఉసిగొలిపి హైదరాబాదులోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల మీద దాడులు చేయడానికి పురమాయించడాని అదేవిధంగా ఏబీఎన్ కార్యాలయం ముందు ధర్నాలు చేయండి అని సమాయత్తం చేయడాని తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు పత్రికల్లో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏబీఎన్ రాధాకృష్ణని ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే కేసులు పెట్టి అక్రమంగా అన్ని స్టేషన్లో



తిప్పుతాం వారి యొక్క ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలను ఒక్క మొదటి సంతకం తోనే ఈ రాష్ట్రంలో క్లోజ్ చేస్తాం అని ప్రకటించడాని తీవ్రంగా తప్పుపడుతూ వారి యొక్క అహంకార పూరితమైన మనస్తత్వాన్ని నిదర్శనం అన్నారు మరి ఎవరైనా అధికారంలోకి వస్తే ప్రజలకు సంబంధించినటువంటి హామీలను ప్రజా సంక్షేమానికి సంబంధించినటువంటి పనులను చేయడానికి మొదటి సంతకాన్ని పెట్టి ప్రజల్లో పేరు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తారు గాని ప్రజల ఓట్లతో ఎన్నికై ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేసే విధంగా రాజ్యాంగ వ్యవస్థలను కుల్లపుడిచి కక్ష సాధింపుతో పరిపాలన సాగించే విధానాన్ని ఒక జగన్మోహన్ రెడ్డికి చెల్లుతుంది అనే విషయాన్ని ప్రజలందరికీ తెలియపరుస్తూ 19 24 మధ్య నిండు శాసనసభలో నందమూరి తారకరామారావు . బిడ్డ నారా చంద్రబాబునాయుడు .సతీమణి భువనేశ్వరమ్మ ను అవమానకరంగా మాట్లాడిన మిమ్మల్ని మీరు ఒక పత్రిక నడుపుతూ నిస్సిగ్గుగా ఎందరో నాయకులను అవమానిస్తూ రాతలు రాసిన మీ పత్రిక ఏమి చేసి ఉండాలని సూటిగా ప్రశ్నిస్తూ మరి ప్రజలు అర్థం చేసుకొని పత్రికాధిపతులైన మిమ్మల్ని ప్రజాస్వామ్యతంగా ఓటు ద్వారా 11 సీట్లతో ఇంటికి సాగనంపింది మీ యొక్క విధానాలని జగన్మోహన్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు తెలియపరుస్తున్నామన్నారు గతంలో 19 24 మధ్య వీరు చేసినటువంటి అరాచక ప్రజా వ్యతిరేక విధానాలకి ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించిన విధ్వంసం పరిపాలనకు మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాటాడినందుకు అమరావతి పోలవరాన్ని ధ్వంసం చేసినందుకు ప్రతిపక్ష నాయకుల్ని ప్రజల్ని అక్రమ కేసులు పెట్టి స్వయానా చంద్రబాబు నాయుడు .నుండి మాలాంటి బీసీ నాయకుల వరకు జైలుకు పంపినందుకు పర్యావసరంగా ప్రజాస్వామ్య యుతంగా 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా బుద్ధి రానటువంటి వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి వీరి పార్టీ అనే విషయాన్ని తెలియపరుస్తున్నాము అంటూ రేపు రాబోవు రోజుల్లో ఇటువంటి విధానాల్ని అవలంబిస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డికి మరొక్కసారి ప్రజాస్వామ్యతంగా ప్రజలు తగురీతులో బుద్ధి చెబుతారని హెచ్చరిస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై దాడి చేయడం ధర్నాలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏబీఎన్ రాధాకృష్ణ .పై కక్ష సాధింపుతో పోలీస్ స్టేషన్లో తిప్పిస్తాను అనడం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలను మొదటి సంతకంతో రద్దు చేస్తాననడం దానిని తీవ్రంగా తప్పుపడుతూ తీవ్రంగా ఖండిస్తూ ప్రజల అధికారమిస్తే కక్ష సాధింపులకు వాడుకొని వ్యక్తులను భవిష్యత్తులో మీలాంటి వారిని అధికారంలోకి గాని ఎట్టి పరిస్థితుల్లో రానివ్వరని తెలియపరుస్తున్నామన్నారు మరొకసారి జగన్మోహన్ రెడ్డి . తన భాషని తన ప్రవర్తన్ని మార్చుకోవాలని హెచ్చరిస్తూ ప్రజలంతా ఈ జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుని అర్థం చేసుకొని తగు రీతులో వారికి బుద్ధి చెప్పాలని మీడియా సమావేశం ద్వారా కోరుతున్నామని గురవారెడ్డి అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి తో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు నైనారు పున్నారావు ఏర్పేడు పిఎసిఎస్ అధ్యక్షులు కందాటి మహేష్ రెడ్డి ఏర్పేడు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మురుగన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్, ఆధ్వర్యంలోగర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వివిధ రకాల పండ్లను డాక్టర్ శ్వేత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట



జంక్షన్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, ఉచిత మెడికల్ క్యాంప్, చిరు వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. మునుముందు కూడా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ చేసేందుకు రేణిగుంట జంక్షన్ లైన్స్ క్లబ్ సభ్యులు సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలియన్ రాజు, సిడిపిఓ కృష్ణవేణి, పీహెచ్ ఎన్ రేణుక, టీబి సూపర్వైజర్ సుమ శ్రీ లక్ష్మి, లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, ట్రెజరర్ కోటేశ్వరరావు, సభ్యులు నవీన్, మురళి, ప్రభు, గురు మోహన్, ఏఎన్,ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదనం బేడు విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలి !సిపిఎం!

### గిరిజనుల ఇంటి పట్టాల పై విఆర్ఓ వివక్ష.. సిపిఎం.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



మదనశీబేడు గిరిజనులపై వీఆర్వో వివక్ష సూపడం దారుణమని సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జిడ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దానరి జనార్ధన్,సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ లు విమర్శించారు. గురువారం నాడు సత్యవేడు నూతన తాసిల్దార్ శివప్రసాద్‌తో జనార్ధన్ మాట్లాడుతూ అత్యంత అట్టడుగు వర్గాలకు చెందిన గిరిజనులకు ఇంటి స్థలాలు లేక మదనంబేడు ప్రభుత్వ స్థలంలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. గత నెలలో జిల్లా కలెక్టర్ గారికి 23 కుటుంబాల వారు అర్జీలు ఇచ్చినప్పటికీ ఈ అర్జీలపై స్థానిక విఆర్ఓ విచారణకు వెళ్లకుండానే తన నోటికి వచ్చినట్లు ఎండార్స్మెంట్ రాసి ఇవ్వడం దారుణం అన్నారు. వీఆర్వో గిరిజన పై వివక్షపూరితంగా వ్యవహరిస్తూ వాళ్ల ఇంటి స్థలాలు అనర్హులుగా రాయడం దారుణం అన్నారు. వారు వేసుకున్న గుడిసెలకు పాఠశాల స్థలానికి సంబంధం లేనప్పటికీ గిరిజనులు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని పాఠశాల స్థలంగా దాని సర్వే నంబర్ 314 ను నమోదు చేసి, మీరు పాఠశాల స్థలంలో గుడిసెలు వేసుకున్నారు కాబట్టి మీకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి వీలుపడదు అని, ఆర్.బి.కె సచివాలయం హెల్త్ సెంటర్ అని రాసి ఎండార్స్మెంట్ వీఆర్ఏ ద్వారా పంపడం దారుణం అన్నారు. ఇలాంటి విఆర్వోలు ఉన్నంతవరకు గిరిజనులకు న్యాయం జరగదని వారు ఆవేదన చెందారు. మదనంబేడు గిరిజనులపై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న విఆర్ఓ పై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తాసిల్దారు గారు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక పంపి గిరిజనులకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. సర్వేర్లును పంపి సమగ్ర రిపోర్టు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణయ్య అనిల్ గిరిజనులు ఎల్లయ్య వెంకటేశు సుకన్య జ్యోతి నాగమ్మ పాల్గొన్నారు

# పోషకాహార లోపం లేని భారత్తే లక్ష్యం కావాలి

**-పోషణ్ పఖ్వాడా అవగాహన సదస్సులో ఎంపీడీవో చంద్రశేఖర్.**

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

పోషకాహారం లోపం లేని భారత్తే లక్ష్యం కావాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి ఆధ్వర్యంలో పోషణ్ పఖ్వాడాపై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ బలవర్ధకమైన పోషకాహారాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చునన్నారు. పైగా పోషక ఆహార అలవాట్లను మెరుగు పరచుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పోషన్ పఖ్వాడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ మాట్లాడుతూ చిన్నపిల్లల ఎదుగుదలలో వయసుకు తగ్గట్టు బరువు ఉండాలన్నారు.పోషక ఆహారం లోపిస్తే అది రక్తహీనతకు దారితీసి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు గర్భవతిగా ఉన్న సమయంలోను,బాలింతగా ఉన్నప్పుడు రక్త పరీక్షలు నిర్వహించుకుని రక్తహీనత నిర్ధారణ అయితే వాటికి మందులు తీసుకోవాలన్నారు. అయితే ప్రతినిత్యం ఆకుకూరలు, గుడ్లు,పాలు,రాగి జావ,చిరుధాన్యాలు ఆహారంగా తీసుకున్నట్లయితే ఆరోగ్యం చాలావరకు మెరుగుపడుతుందన్నారు.ప్రస్తుతం వేసవి తీవ్రత దృశ్య ఉదయం 10:30 కల్లా పనులు ముగించుకొని ఇంట్లో ఉండాలన్నారు.దీంతో పాటు ఓఆర్ఎస్( ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్



)ప్యాకెట్లు కూడా ప్రతి పంచాయతీ పరిధిలో సంబంధిత ఏఎన్ఎం వద్ద అందుబాటులో ఉందన్నారు.నీరసం ఏర్పడినప్పుడు వీటిని వాడాలన్నారు. ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని పోషకాహార క్లినిక్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పోషణ్ పక్వాడా కార్యక్రమంలో రక్తహీనతను తగ్గించడంతోపాటు 0-6 సంవత్సరాల పిల్లలు,గర్భిణీలు,బాలింతల ఆరోగ్య స్థితిని పెంపొందించడంపై దృష్టి సారిస్తుందన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు,బాలింతలకు శిశువులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. తదనంతరం పోషణ్ పక్వాడకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి,ఎంఈఓ 2 ఉష,దాస్కుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ ఈఓ సుబ్రహ్మణ్యం,చిన్నపాండూరు పిహెచ్సి రవీంద్రనాథ్,టాటా ట్రస్ట్ ప్రతినిధి కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చెంచులక్ష్మి,శిల్ప,జ్యోతి,యమున, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు పోతున్నాయి

### నరకంగా మారిన రాత్రి ప్రయాణం

### ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

### సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సత్యవేడు నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**- నియోజకవర్గంలో కూరపాటి శంకర్ రెడ్డి మార్క్ రాజకీయం**

**- నారాయణవనం మాజీ ఎంపీపీ గోవిందస్వామి వర్గం శంకర్ రెడ్డికి మద్దతు తెలపడంతో సొంత ఇలాకా ఎమ్మెల్యే ఆదిమూలంకి ఎదురు దెబ్బ**



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు నియోజకవర్గంలో ఏర్పడిన ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, పార్టీని బలోపేతం చేసే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూరపాటి శంకర్ రెడ్డికి అప్పగించిన సంగతి తెలిసిందే. పదవి చేపట్టిన నాటి నుండి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, కార్యకర్తలను సమన్వయం చేస్తూ శంకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఆయన పనితీరుకు, నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతకి ఆకర్షితులైన పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంటున్న పలువురు నేతలు ఇప్పుడు ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు సిద్ధమవుతున్నారు.ఇందులో భాగంగా బుధవారం నారాయణవనం మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిములం సన్నిహిత వర్గీయలుగా ముద్రపడిన మాజీ ఎంపీపీలు గోవిందస్వామి, భక్తవత్సలం, మాజీ సర్పంచ్ కంద స్వామి నాయుడు ల వర్గం కూరపాటి శంకర్ రెడ్డి నాయకత్వానికి మద్దతు పర్యటించడం నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది.కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో మాజీ ఎంపీపీ గోవిందస్వామి, భక్తవత్సలం, మాజీ సర్పంచ్ కంద స్వామి నాయుడు, నాగరాజు, ముకేష్, రాజేష్ టీడీపీ 150 మంది కార్యకర్తలు కూరపాటి శంకర్ రెడ్డిని కలిశారు.సత్యవేడు నియోజకవర్గం మరియు నారాయణవనంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శంకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వర్గంగా ముద్రపడిన కీలక నేతలు ఇలా టిడిపి కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి వైపు చేరడం సత్యవేడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.



## నాయుడుపేటలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ

### పట్టపగలే దోపిడీకి పాల్పడ్డ దుండగులు,

### వాటర్ ప్యాకెట్లు లేవంటే చాక్లెట్ అన్న ఇవ్వు అమ్మ అంటూ దోపిడీకి పాల్పడ్డ దుండగులు.

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం శ్రీరామ్ నగర్ లో దొంగలు హల్చల్ చేశారు. పట్ట పగలు మహిళ గిరిజమ్మ మెడలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ చేశారు. వివరాలు లోకి వెళితే... నాయుడుపేట పట్టణం శ్రీరామ నగర్ కాలనీకి చెందిన గిరిజమ్మ తన ఇంటి ముందు చిన్న బొంకు నిర్వహిస్తుంది. రోజులాగే ఈ రోజు బంకు తీసి ఇంటి ముందు కూర్చొని ఉండగా గుర్తు తెలియని గుండగులు మోటార్ సైకిల్లో అక్కడికి చేరుకొని వాటర్ ప్యాకెట్లు కావాలంటూ గిరిజమ్మ ను అడిగారు,మేము వాటర్ ప్యాకెట్లు అమ్మడం లేదంటూ బదులు ఇవ్వడంతో కనీసం చాక్లెట్లు ఇవ్వమని,గిరిజమ్మ చాక్లెట్ ఇస్తుండగా అగాంతకుడు శరవేగంతో మెడలోని నాలుగు సవర్ల బంగారు సరుడు అపహరించి మోటార్ సైకిల్ పై పరారయ్యారు. గిరిజమ్మ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టపగలు బంగారు నగచోరీ జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురి అయ్యారు.

# రాష్ట్ర ఎస్సీ కులాల కమిషనర్ చైర్మన్‌కి వినతిపత్రం.....

**-దళితవాడల సమస్యను తీర్చాలని ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి కలెక్టరేట్ నందు 9 ఏప్రిల్ 2026వ తేదీన రాష్ట్ర ఎస్సీ కులాల చైర్మన్ శ్రీ కె ఎస్ జవహర్ గారికి దళితుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్నది. వడమాల పేట మండలంలో వడమాలపేట దళితవాడ, వడమాలపేట (ఏ ఏ డబ్ల్యు), వడమాల దళితవాడ, పూడి ఎస్టీ కాలనీలలో ఇంతవరకు స్మశానం లేక రైల్వే స్థలాలలో వేసుకుంటున్నారని, అదేవిధంగా కాయంపేట దళితవాడ, ఓబిఆర్ కండ్రిగ (ఏ ఏ డబ్ల్యూ), వేమాపురం (ఏ ఏ డబ్ల్యూ), తిరుమన్యం దళితవాడలో స్మశానానికి దారి లేక ఇబ్బంది పడుతున్నారు. బండ కింద (ఏ ఏ డబ్ల్యూ), ఓబిఆర్ కండ్రిగా (ఏ ఏ డబ్ల్యు) లో గ్రామానికి దారి ఏర్పాటు చేయాలని,ఎస్.బి.ఆర్.పురం లెక్క దాకలలో ఎత్తుగడ్డలో ఐదువేల ఎకరాలు కలదు. దీనిని ఎస్సీ ఎస్టీలకు పంచాలని, అదేవిధంగా అంబేద్కర్ కాలనీ, చెంచువారి ఎస్టి కాలనీ గ్రామాలను గ్యాప్ ఏరియా నుండి రెవిన్యూ రికార్డులలో ఆన్లైన్లో ఎక్కించాలని రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్ కి వివరించడం జరిగింది. స్పందించిన రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్ కె.ఎస్.జవహర్ తిరుపతి జిల్లా కలెక్టర్ కి దళితవాడల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.హరిబాబు,ఈ.శ్రీనివాసులు,టీ.చెంచయ్య,డి.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 10 ఏప్రిల్ 2026


## నవ్యాంధ్రా సాధన కోసం ఏపీ సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేస్తాయి
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడతాయి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ఉద్ఘాటన- చిత్తూరు పార్లమెంటు ప్రగతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్న ప్రసాదరావు

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.



నవ్యాంధ్రప్రదేశ్ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప జేస్తాయన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడతాయని ఉద్ఘాటించిన ఆయన..., చిత్తూరు పార్లమెంటు ప్రగతి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని తెలియజేశారు. వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి మావిగన్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. ఎన్డీఏ సర్కార్ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాజధానిని నిర్మించి, తెలుగు జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పాలనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ఈ రకమైన విమర్శలు చేయడం తగదన్నారు. అమరావతి రాజధాని కావాలని, దీనికి సంబంధించి వేల ఎకరాలు అవసరమని చెప్పిన వారు ఇప్పుడు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెట్టడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 2014లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన, తీవ్ర ప్రతికూలతలకు దారితీసిన నేపథ్యంలో.,2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను, ఎన్డీఏ సర్కార్ సహకారంతో సాధిస్తోందని ఆయన చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు.... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ..,ఓ ప్రణాళిక బద్ధంగా ప్రజలకు సుపరిపాలన అందించడం తమ అందరికీ గర్వకారణంగా ఉందన్నారు.ఇకనైనా ప్రతిపక్షాలు తమ వైఖరిని మార్చుకోవాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హితవు పలికారు.

## ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

### సత్యవేడు నూతన తహసిల్దార్ ఎస్.శివప్రసాద్.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



రెవెన్యూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే వినతులను పరిష్కరించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని తిరుపతి జిల్లా సత్యవేడు నూతన తహసిల్దార్ శివప్రసాద్ స్పష్టం చేశారు.సత్యవేడు నూతన తహసిల్దార్గా శివప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం చేసుకోకుండా చూస్తానన్నారు.అయితే రెవెన్యూ సమస్యల పరిష్కార విషయంలో ప్రజలు కూడా తగిన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. మండలంలో తలెత్తే భూసమస్యలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఇక ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక రకాల సేవలు అందుబాటులో ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగవే కులం,ఆదాయం,స్థానికం,వన్ బి, అడంగల్,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం వంటివి సులువుగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు.దీనికోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రెవెన్యూ సమస్యలకు సంబంధించి ప్రతి సోమవారం ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తామన్నారు. కాగా ఇక్కడ తహసిల్దార్గా పనిచేస్తున్న రాజశేఖర్ డిప్యూటేషన్పై జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కాగా కలెక్టరేట్ జి.సెక్షన్లో సూపర్డెంట్గా పని చేస్తున్న శివప్రసాద్ డిప్యుటేషన్పై సత్యవేడు తహసీల్దారుగా బదిలీ కావడంతో శివప్రసాద్ బాధ్యతలు చేపట్టడం జరిగింది.

## బంగారుపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



వెంకటగిరి పట్టణములోని బంగారుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలు, పోషకాహారం మరియు ఓఆర్ఎస్ .పంపిణీ తదితర అంశాలపై వైద్యులతో సమీక్షించారు. గర్భిణీలకు అంగన్‌వాడీ ద్వారా అందుతున్న పౌష్టికాహారం, మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరుపై ఎమ్మెల్యే గారు ఆసుపత్రిలో అటెండెన్స్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడాన్ని గుర్తించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల లోపల సిబ్బంది విధులకు హాజరుకావాలని, సమయానికి రాని వారికి విధిగా (గైర్హాజరు) వేయాలని కఠినంగా ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణలో ఉన్న చిన్న చిన్న లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు.





## వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుడు గుంటకింద పల్లి చంద్ర మోహన్ ఆకస్మిక మృతి..

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్..





శ్రీకాళహస్తి మండలం, ఎగువవీధి కి చెందిన వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుడు గుంటకింద పల్లి చంద్ర మోహన్ ఆకస్మిక మృతి చెందారు కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి .అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బ్రరీ సుదర్శన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, కోటేశ్వర రెడ్డి,భరత్,చిన్నం నారాయణ, చంగల్రాయలు తదితరులు ఉన్నారు.

## మదనం బేడు విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

**గిరిజనుల ఇంటి పట్టాల పై విఆర్ఓ వివక్ష.. సిపిఎం**

ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం



మదనశీబేడు గిరిజనులపై వీఆర్వో వివక్ష సూపడం దారుణమని సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జిడ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్,సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ లు విమర్శించారు. గురువారం నాడు సత్యవేడు నూతన తాసిల్దార్ శివప్రసాద్ తో జనార్ధన్ మాట్లాడుతూ అత్యంత అట్టడుగు వర్గాలకు చెందిన గిరిజనులకు ఇంటి స్థలాలు లేక మదనంబేడు ప్రభుత్వ స్థలంలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. గత నెలలో జిల్లా కలెక్టర్ గారికి 23 కుటుంబాల వారు అర్జీలు ఇచ్చినప్పటికీ ఈ అర్జీలపై స్థానిక విఆర్ఓ విచారణకు వెళ్లకుండానే తన నోటికి వచ్చినట్లు ఎండార్స్మెంట్ రాసి ఇవ్వడం దారుణం అన్నారు. వీఆర్వో గిరిజన పై వివక్షపూరితంగా వ్యవహరిస్తూ వాళ్లు ఇంటి స్థలాలు అనర్హులుగా రాయడం దారుణం అన్నారు. వారు వేసుకున్న గుడిసెలకు పాఠశాల స్థలానికి సంబంధం లేనప్పటికీ గిరిజనులు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని పాఠశాల స్థలంగా దాని సర్వే నంబర్ 314 ను నమోదు చేసి, మీరు పాఠశాల స్థలంలో గుడిసెలు వేసుకున్నారు కాబట్టి మీకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి వీలుపడదు అని, ఆర్.బి.కె సచివాలయం హెల్త్ సెంటర్ అని రాసి ఎండార్స్మెంట్ వీఆర్ఏ ద్వారా పంపడం దారుణం అన్నారు. ఇలాంటి విఆర్వోలు ఉన్నంతవరకు గిరిజనులకు న్యాయం జరగదని వారు ఆవేదన చెందారు. మదనంబేడు గిరిజనులపై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న విఆర్ఓ పై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తాసిల్దారు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక పంపి గిరిజనులకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. సర్వేర్లను పంపి సమగ్ర రిపోర్టు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణయ్య అనిల్ గిరిజనులు ఎల్లయ్య వెంకటేశు సుకన్య జ్యోతి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేటు విద్యాసంస్థల్లో పెరుగుతున్న అరాచకం..!

- ఫీజులు కట్టలేదని విద్యార్థులకు నరకం చూపిస్తారా ?
- విద్యార్థుల భవిష్యత్తు, భద్రతకు ముప్పు తలపెడతారా ?
- ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నేతలు ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి నగరంతో పాటు తిరుపతి పరిసరాల్లో వున్న ప్రయివేటు విద్యా సంస్థల్లో అరాచకం, అమానవీయం పెరుగుతోందని, ఫీజులు సకాలంలో కట్టలేదని విద్యార్థులకు నరకం చూపిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం, కాలేజీల నుంచి పిల్లలు పరారైనా ఎటువంటి చర్యలు లేకపోవడం వంటి సంఘటనలు ఈ ఆరోపణలకు సాక్ష్యంగా నిలిచాయని రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, చంద్రగిరి నియోజవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డిలు ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామం లోని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం ముల్లంగుంట వద్దనున్న గీతం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్మొదటి సంవత్సరం చదువుతున్న జస్వంత్ కుమార్ రెడ్డి గత నెల 11వ తారీఖున కళాశాల నుండి పారిపోతే 30 రోజులవుతున్నా అతని ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు, కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు. పేద విద్యార్థి కంటికి కనిపించకుండా కాలేజీ నుంచి పరారైతే ఆ కాలేజీ యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదో అర్థం కావడం లేదని, ఆ కాలేజీ యజమాని టీడీపీకి మద్దతుదారు కావడమేనా..? అని అనుమానం వ్యక్తం చేశారు. అదేవిధంగా పెరుమాళ్లపల్లి వద్దనున్న వికాస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ యజమాని విద్యార్థిని ఫీజు కట్టనందుకు మరుగుదొడ్లు కడిగించడం, తరగతి గదులు ఊడ్చడం, ప్లేట్లు కడిగించడం వంటి చర్యలతో ఆమెకు నరకం చూపారన్నారు. గత కొద్దిరోజులుగా ఆ నర్సింగ్ కళాశాలలో జరుగుతున్నటువంటి అకతవకలపై ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్టార్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

### విద్యార్థి సంఘాలకు డబ్బులు

కాలేజీల్లో జరిగే అన్యాయాలు, అకృత్యాలపై నిలదీసేందుకు వెళ్లే కొన్ని విద్యార్థి సంఘాల నాయకులకు డబ్బును ఎరగా చూపించి తప్పులు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి కాలేజీల యాజమాన్యంతో పాటు డబ్బులు వసూళ్లకు పాల్పడే విద్యార్థి సంఘాల నాయకులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏదైనా కళాశాలలో సమస్యల కోసం పోరాడుతు ఉన్నప్పుడు సమస్యను తప్పుదోవ పట్టించేందుకు కళాశాల యాజమాన్యంతో కుమ్మక్కై వారి నుంచి డబ్బులు వసూళ్లు చేసే సందర్భంలో వైయస్సార్ విద్యార్థి విభాగం తరఫున ఎవరైనా అలాంటి తప్పుకు సిద్ధపడితే తమకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారిపై అధిష్టానంకు ఫిర్యాదు చేసి పార్టీ నుంచి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. వైయస్సార్ విద్యార్థి విభాగం ఎప్పటికీ విద్యార్థుల పక్షాన నిలబడుతుందని, విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ రెడ్డి కార్యదర్శి నరేష్ కుమార్ చంద్రగిరి మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు గూడూరు రఫీ రామచంద్రపురం మండల అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి చిన్నగొట్టికల్లు అధ్యక్షుడు నక్క హరిబాబు ఎర్ర వారి పాలెం విద్యార్థి విభాగం నాయకుడు శేషారెడ్డి మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ తదితరులు. పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాకాలలినిర్వహించడం జరిగింది

ప్రజా భూమి ప్రతినిధి పాకాల.







చంద్రగిరి నియోజకవర్గంవారి యొక్క ఆదేశాల మేరకు సహాయ సహకారాలతో ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. గురువారం చంద్రగిరి నియెజకవర్గం లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాకాల నందు ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పులివర్తి వెంకటప్రసాద్( నాని) , శాసనసభ్యులు, చంద్రగిరి నియోజకవర్గం వారు జాబ్ మేళా జ్యోతి ప్రజ్వలనతో జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులివర్తి వెంకటప్రసాద్( నాని) శాసనసభ్యులు, చంద్రగిరి నియోజకవర్గం జాబ్ మేళా ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు చంద్రగిరి నియోజకవర్గంలో గత సంవత్సరం 03-01-2025 తేదీన నారావారిపల్లి లో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అర్హత పొందిన 611 మంది యువతి యువకులు బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగం చేస్తున్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు పాకాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కావున నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ యువకులు అందరూ ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి చంద్రగిరి నియోజకవర్గం లో జాబ్ మేళ నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే జాబ్ మేళాను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 12 బహుళ జాతీయ కంపెనీలు ఈ జాబ్ మేళాలో హాజరవుతున్నాయి అదేవిధంగా ఇందులో దాదాపు 900 ఉద్యోగాల కొరకు ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు మరియు యువతి యువకులు ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలకు ఇంటర్వ్యూకు హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని మీ కుటుంబానికి అదే విధంగా చంద్రగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొని రావాలని ఎమ్మెల్యే. తెలియజేశారు. అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్స్ గౌరవ శాసనసభ్యులు చంద్రగిరి నియోజకవర్గం వారి చేతులు మీద ఇప్పించడం జరిగినది. అలాగే సెలెక్ట్ అయిన వారందరినీ అభినందించడం జరిగినది. డా ఎస్ వి. రమేష్ ,ప్రిన్సిపాల్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాకాలలి వారు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో వివిధ కంపెనీల వారితో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఆర్. లోకనాథం, డిఎస్డివో, ఏపీ ఎస్ ఎస్ డి సి .మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 276 మంది హాజరవుగా, 109 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినది, అలాగే 26 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది.ఈ కార్యక్రమంలో గురు , జనసేన పార్టీ, మండల ప్రెసిడెంట్, వాసుదేవ్ రావు, ఎంపీడీవో ,పాకాల మండలం సంతోష్ సాయి . ఎమ్మార్వో, పాకాల మండలం, శ్రీమతి పద్మజా , జడ్పిటిసి, పాకాల, ఆర్. లోకనాథం ,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, డా ఎస్ వి రమేష్ , ప్రిన్సిపాల్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల , పాకాల, ముసలమాని , వైస్ ప్రిన్సిపాల్ , ఏ గణేష్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాకాల,ఏ పీ ఎస్ ఎస్ డి సి, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## ఎంసీఏ ఫలితాలలో స్కిమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్...



P.DIVYA

శ్రీకాళహస్తి మండలం, కాపుగున్నేరి గ్రామ సమీపంలోని శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ ( స్కిమ్స్) కళాశాల నందు 09- 04- 2026 న ఎంసీఏ 2024-26 బ్యాచ్ రెండవ సెమిస్టర్ ఫలితాల "విజయోత్సవ సభ" అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతా దేవి, హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఆగస్టు మాసంలో జరిగిన ఎంసిఏ రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయి, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ... స్కిమ్స్ కళాశాల విద్యార్థులు 82% ఉత్తీర్ణత సాధించి, విశ్వవిద్యాలయం స్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు,



A. KAVITHA

ఇందులో...

1. ఎ. కవిత : 8.35 తో ప్రథమ స్థానం.
2. సి. చాందిని : 8.28 తో ద్వితీయ స్థానం
3. పి దివ్య : 8.28 తో తృతీయ స్థానంలో

జిపిఏ సాధించి టాపర్లుగా నిలిచారు.



C. CHANDINI

ఇంతటి ఘన విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థులకు స్కిమ్స్ మేనేజ్మెంట్ అభినందనలు తెలియజేశారు.

## ముక్కంటి సేవలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరా స్వామి వారి సేవలో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన పటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణా రాష్ట్ర నేత టీ. నందీశ్వర్ గౌడ్ శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకోవడం జరిగినది. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న అనంతరం ఆశీర్వాదం మండపం నందు వారికి శేషవస్త్రం కప్పి, వేద పండితుల ఆశీర్వచనంతో పాటు వాయు లింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పీఆర్ఓ మహేష్ రెడ్డి, ఆలయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బద్వేలు నియోజకవర్గంలో ప్రజానీకానికి సాగునీరు తాగునీరు అందించే బ్రహ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందంటే! అబ్దుల్ ఖాదర్ పోరాట పటిమే

### నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవిత కాలాన్ని పణంగా పెట్టి కుటుంబం కంటే పార్టీయే ముఖ్యమని పనిచేసిన అరుదైన నేత అబ్దుల్ ఖాదర్





ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఒకరైన కామ్రేడ్ జి. అబ్దుల్ఖాదర్ భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా సీనియర్ నాయకులు కామెడీ అబ్దుల్ ఖాదర్ సంస్మరణ సభ గురువారం ఆయన స్వగృహం దగ్గర సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ 1936 జులై 17 వ తేదీన కలసపాడు మండలంలోని గౌస్ భీ,. అబ్దుల్ రెహమాన్ దంపతులకు జన్మించిన జి. అబ్దుల్ ఖాదర్ 1958 లో వివాహం అనంతరం పోరుమామిళ్ళకు వచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాధిస్తున్న వీరోచిత పోరాటాలు ఆనచివేత, దోపిడి, అంటరాని తనానికి వ్యతిరేకంగా ప్రజలకు అండగా నిలిచి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన అబ్దుల్ ఖాదర్ 1960 లో సిపిఐ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వీకరించి, ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పేద ప్రజలకు అండగా నిలవడంతో, ఉద్యమ ప్రస్థానాన్ని మొదలు పెట్టి సిసిఐ సోరుమామిళ్ళ మండల కార్యదర్శిగా, బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యునిగా, ఏరియా కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పని చేశారు. ప్రజలు వారి పోరాటానికి గుర్తించి గ్రామ పంచాయితీ వార్డు మెంబర్, 11 సంవత్సరాలు గ్రామ ఉపసర్పంచ్గా ఎన్నుకోన్నారు. ఆయన ప్రజలకు సేవచేశారు. నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ తగినంత వర్షపాతం లేక, కరువు నాతన పడుతున్న రాయలసీమ రైతాంగం నీటివెతలు, తీరాలాంటే కృష్ణా జలాలు రాయలసీమకు మళ్ళించాలని సాగిన స్ఫూర్తి వీరోచిత పోరాటాలు అబ్దుల్ ఖాదర్ లాంటి వారి ఆలోచనలకు పదును పెట్టి కడప జిల్లా నీటి కష్టాలు భౌగోళిక పరిస్థితు లు, నీటి అవసరాలను గుర్తించి గ్రామ గ్రామానికి నీటి పారుదల ప్రాజెక్టుల అవసరాన్ని ప్రజలకు వివరించి ఉద్యమాలకు ఉసిగొల్పడంలో ప్రముఖ పాత్ర పోషించారు. గాలేరు నగరిలో అంతర్భాగమైన గండికోట ప్రాజెక్టు సాధ్యం కాదన్న పాలకుల కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ కడప జిల్లా కలెక్టరెట్ కేంద్రంగా చేసుకొని ప్రాణాలను పణంగా పెట్టి సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ జె. వెంకట్రామిరెడ్డి (జె.వి) తో కలిసి అబ్దుల్ ఖాదర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. వీరి పోరాటాన్ని గుర్తించిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, అధిక సంఖ్యలో అణగారిన వర్గాలు కలిగిన బద్వేల్ నియోజకవర్గంలో చెప్పుకో దగ్గ ప్రాజెక్టు గానీ, పరిశ్రమలు లేక గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారని వలసలు నివారించాలంటే బద్వేలు నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతీ ఎకరాకు సాగునీరు, అందించేందుకు తెలుగు గంగాలో అంతర్భాగమైన బ్రహ్మం! సాగర్ పూర్తి చేసి పోరుమామిళ్ళ బద్వేలు చెరువులకు అనుసందానం నుంచి అట్లూరు చివరి ఆయుకట్టు వరకు నీరు అందించాలని బ్రహ్మం సాగర్ నుండి పోరుమామిళ్ళ వరకు జరిగిన పది రోజుల పాదయాత్రలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు బ్రహ్మం సాగర్ పర్యటన సందర్భముగా జరిగిన ఉద్యమంలో లాఠి చార్జీలు అరెస్టు జైళ్ళ లెక్కచేయకుండా పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. అబ్దుల్ ఖాదర్ జీవితంలో ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వెంటాడిన, నమ్మిన సిద్ధాంతాల కోసం ఏమాత్రం సదలకుండా అచంచలమైన విశ్వాసంతో 66 సంవత్సరరాల ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించిన నిరాడంబరతకు నిస్వార్థానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన కామ్రేడ్ జి అబ్దుల్ ఖాదర్ గారికి జోహర్లు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎండి విజయ జ్యోతి మాట్లాడుతు...చిన్ననాటి నుంచి ఆయన పోరాటాలను నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఇలాంటి నాయకుల యొక్క ప్రోత్సాహాన్ని అనుభవాన్ని తీసుకున్నానని నిరంతరం పేదల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీలు జరగాలని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి ఉపాధి హామీ చట్టంపై సమిష్టి పోరాట నిర్వహిస్తామని ఆమె తెలిపారు మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.... అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, ఎస్ టి యు జాతీయ నాయకులు రమణారెడ్డి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు బ్రహ్మానందరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామయ్య వీర శేఖర్, చంద్రశేఖర్,విజయలక్ష్మి బాల ఓబయ్య, వెంకట్రాముడు వేణుగోపాల్,బాదుల్లా ఏరియా సహాయ కార్యదర్శులు పి.వి రమణ, ఇమ్మానియేల్ మండల కార్యదర్శి రవికుమార్ జిల్లా సమితి సభ్యులు కోడూరు కేశవ పీరయ్య, అబ్దుల్ ఖాదర్ కుమారులు షరీఫ్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించండి.. జీతాలు సక్రమంగా ఇవ్వండి

### మెప్మా కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపిన ఆర్పీలు - కమిషనర్, మెప్మా సిఎంఎం కు వినతి పత్రం అందజేసిన ఆర్పీలు



ప్రజాభూమి,పులివెందుల టౌన్
డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తున్న యానిమేట ర్లు పని భారం ఎక్కువైందని, వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని,ఆరోగ్యాలు సహకరించ దం లేదని పని భారం తగ్గించాలి అంటూ మెప్మా కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా గత రెండు రోజుల క్రితం వైజాగ్ లో ఒత్తిడికి గురై జయలక్ష్మి అనే యానిమేటర్ మృతి చెందడంతో ఆమెకు సంఘీభావంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అధిక పని భారం తో ఒత్తిడికి గురి అవుతున్నామని పని భారం తగ్గించాలి అని మెప్మా సి ఎం ఎం నాగలక్ష్మి, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్లకు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి తమకు వేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.దీనికి తోడు ఎన్. బి. కె ఆన్లైన్, డ్వాక్రా మహిళలు చేర్పులు,తొలగించడం, డ్వాక్రా సమావేశాలు, ఎస్ ఎల్ ఎఫ్ ఆడిట్లు ఇలా ఎన్నో రకాల పనులు చేస్తున్నామని దీనికి తోడు కొత్తగా ఎంసిపి స్టాంప్ చేయమని అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు అధికంగా ఉండడంతో తమ ఆరోగ్యాలు సహకరించలేదని కావున మాపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళం - రేణిగుంట రోడ్డు అభివృద్ధికి ముందడుగు -- తెలుగు గంగ పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులకు భూమి పూజ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి నగర ప్రజల చిరకాల స్వప్నమైన మంగళం ఆర్టిఓ ఆఫీసు నుండి శెట్టిపల్లి మీదుగా రేణిగుంట రోడ్డు వరకు నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను పునరుద్ధరించే దిశగా కీలక అడుగు పడింది. మంగళం వద్ద తెలుగు గంగ పైప్‌లైన్ పనులకు తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్. మంగళం నుండి రేణిగుంట రోడ్డు వరకు సుమారు 2.9 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి పనులు 2019 నుండి నిలిచిపోయాయి. తెలుగు గంగ పైప్‌లైన్ పనుల కోసం తుడా ఆధ్వర్యంలో తుడా నిధుల నుండి 2.9 కోట్లు కేటాయించడం జరిగింది. 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టీటీడీ సౌకర్యార్థం 19.5 కోట్లతో ఈ రోడ్డు పనులను మంజూరు చేసినప్పటికీ,పనులు ఆగిన వైనం. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి . చొరవతో తిరిగి పైప్ లైన్ పనులకు తుడా నిధులు కేటాయింపు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యంత వేగంగా పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తయితే, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు పూర్తిగా తొలగి శెట్టిపల్లి మీదుగా రేణిగుంట రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు ఎస్ ఈ రవీంద్రయ్య, రెవెన్యూ, తుడా అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు మరియు కూటమి స్థానిక నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## తిరుపతిలో లక్కీ షాపింగ్ మాల్ 16వ స్టోర్ ఘనంగా ప్రారంభం: పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ 'లక్కీ షాపింగ్ మాల్' తన 16వ ప్రతిష్టాత్మక బ్రాంచ్‌ను నేడు ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి నగరంలో లక్కీ షాపింగ్ మాల్ తన 16వ స్టోర్‌ను ప్రారంభించడం సంతోషకరం. సామాన్యులకు సైతం నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మాల్ ప్రతినిథులు,స్థానిక నాయకులు, వినియోగదారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌లో వివక్షపై రాష్ట్ర ఎస్సీ ఛైర్మన్ జవహర్‌ను కలిసిన స్విమ్స్ బృందం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్విమ్స్ బృందం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించింది. ఆసుపత్రిలో పనిచేస్తున్న దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల పట్ల స్విమ్స్ యాజమాన్యం వివక్షపూరిత వైఖరిని అవలంబిస్తున్నదని వారు వివరించారు. కలెక్టరేట్‌లో కలిసిన స్విమ్స్ బృందంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, బి. వెంకటేష్, మునేంద్ర, పి. వెంకటేష్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్విమ్స్ ఆసుపత్రిలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులకు పలుమార్లు హామీలు ఇస్తూ సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే 15 రోజుల తర్వాత మరల తిరిగి వచ్చి ఈ అంశాలపై దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్విమ్స్ బృందం నాయకులు తెలిపారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ బంజారా డే వేడుకలు



ప్రజభూమి -పీలేరు
మంగళవారం రాత్రి ఇంటర్నేషనల్ బంజారా డే సందర్భంగా మండలంలోని బంజారా సమాజ సభ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బంజారా ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బంజారా సమాజం యొక్క సంప్రదాయాలు, భాష, సంస్కృతిని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. యువత తమ మూలాలను మరవకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో బంజారా సమాజ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం మరింత పెరగాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు కూడా నిర్వహించి అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోబోతాయి అన్నారు. ఈ వేడుకలు బంజారా సమాజ ఐక్యతను, గౌరవాన్ని కాపాడే విధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ నాగమణి నాయక్ రవి నాయక్ రవీంద్ర నాయక్ గోపీనాయక్ రామ్మూర్తి నాయక్ పాల్గొన్నారు.

# చంద్రగిరి పోలీస్ స్టేషన్ ముందు వైఎస్ఆర్‌సీపీ నిరసన

### --ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని డిమాండ్

### -- మహిళలను అగౌర పరిచేలా ప్రసారాలు చేయడం తగదు

### -- వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి
చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. నియోజక వర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం నిరసన చేపట్టారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా మహిళలను కించపరిచేలా తన చానల్‌లో ప్రసారాలు చేస్తున్నారని ఆరోపించారు. సమాజహితం కోసం పని చేయాల్సిన మీడియా సంస్థలు ఒక రాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. టీవీ5 ఛైర్మన్ బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి లభించడంపై అసంతృప్తితో వేమూరి ర్యాధాకృష్ణ అమాయక మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రసారాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఆయనకు అనుకూలంగా వార్తలు ప్రసారం చేసినప్పటికీ రాధాకృష్ణకు కాకుండా బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ బాధ్యతలు ఇవ్వడం, ఇప్పుడు ఆ పదవి కోసం చంద్రబాబును మెప్పించేందుకు ఇలాంటి కథనాలు ప్రసారం చేస్తున్నారా ? అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాల్సిన మీడియాను అడ్డుపెట్టుకుని వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్న రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు చంద్రగిరి పోలీస్ స్టేషన్ ముందు వైఎస్ఆర్‌సీపీ నేతలు నిలబడి ఏబీఎన్ రాధాకృష్ణకు వ్యతిరేఖంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి సీఐ సురేష్ కుమార్‌కు ఫిర్యాదు అందజేశారు. ఇదే అంశంపై చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి కూడా మరో ఫిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీకి చెందిన పాకాల, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, ఎర్రా వారిపాళెం, తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





## అన్నా -చెల్లెళ్ల జ్ఞాపకార్థం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

### మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని మెయిన్ రోడ్ లో వినాయకుని గుడి సమీపంలో ఉన్న విజయ పాల డైరీ వద్ద అన్నా చెల్లెలు వేముల మండల మాజీ మండల అధ్యక్షులు రామిరెడ్డి జనార్దన్ రెడ్డి, బండి నాగరత్నమ్మ ల జ్ఞాపకార్థం విజయ పాల డైరీ నిర్వాహకులు బండి రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు బండి రామ ప్రదీప్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ లు మజ్జిగ చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది లేని విధంగా ఎండలు మండిపోతున్నాయని, వేసవి తాపానికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు శ్రేయస్సు దృష్ట్యా చల్లని మజ్జిగ, చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామన్నారు. రామిరెడ్డి జనార్దన్ రెడ్డి,బండి నాగ రత్నమ్మ ల జ్ఞాపకార్థంగా ఆరు సంవత్సరాలుగా వేసవి కాలంలో ఏటా మూడు లక్షల రూపాయలు వెచ్చించి ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న రామకృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డిలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మయ్య,నవీన్, బత్తల పవన్ కుమార్, కొత్తపల్లె ఉపేంద్ర రెడ్డి మణి, శ్రీరాములు, బలపనూరు కృష్ణ , రవీంద్రారెడ్డి, రిటైర్డ్ పిఈటి కొండారెడ్డి,బిజెపి నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో క్యాడర్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు , కార్యకర్తలతో పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేయా లని ఆయన క్యాడర్ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో నిలిచిపోయి న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. తొందర్లో జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మారెడ్డి జోగిరెడ్డి, మహబూబ్ బాషా, పుష్ప నాథ్ రెడ్డి, షబ్బీర్, మల్లికార్జున, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

ప్రజభూమి :పీలేరు
2026,27 విద్యా సంవత్సరాల సంబంధించిన ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈ నెల 12వ తేదీన ఆదివారం రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మూడే శీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు మార్చి ఒకటి నుంచి ఏపీ మోడల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న విద్యార్థులకు ఈనెల 12న ఏపీ మోడల్ స్కూల్ లోనే పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు విద్యార్థులు హాల్టికెట్ స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు లేక నెట్ సెంటర్లలో మీ సేవ కేంద్రాలలో హాల్ టికెట్లు పొందవచ్చు అన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రం వద్ద హాజరు

## ఘనంగా బండ్లమాంబ రాజ్యమాత దేవి బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల మండలం యారసాల గ్రామ సమీపంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఈ శ్రీ ప్రసన్న బండ్లమాంబ రాజ్యమాత దేవి బ్రహ్మోత్సవాలు ఈనెల 5వ తారీఖు నుండి ఏడో తారీఖు వరకు అత్యంత ఘనంగా జరిగాయి వేలాది మంది భక్తులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ. శ్రీ ప్రసన్న బండ్లమాంబ. శ్రీ రాజమాత దేవి. ఆలయానికి భూమి పూజ చేసి ఆలయం నిర్మించడం జరిగింది. మా తల్లి పోతిరెడ్డి కృష్ణమ్మ అమ్మవారికి ఉత్సవ విగ్రహాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. అమ్మవారు ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం. వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. ఉద్యోగాలు లేని వారికి ఉద్యోగ ప్రాప్తి . సమస్యలు ఉన్నవారు అమ్మవారి కి చెప్పుకోవడం ఆ సమస్య లు సమసిపోవడం. జరుగుతున్నదని భక్తుల నమ్మకం. బెంగళూరు నగరంలో అమ్మవారి గుడి ఆశ్రమం నిర్మించారు. అలాగే రాష్ట్రంలో అనేక చోట్ల అమ్మవారి గుడి ఆశ్రమాలు ఉన్నాయి. శ్రీ రాజమాత దేవి . సధర్మ సాధన నిలయం చంద్ర రావు. ప్రకాశం జిల్లా. అనుబంధ సంస్థగా వెలసి భక్తులందరి. మనోభీష్టములు నెరవేర్చుచూ ఎల్లప్పుడూ పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు . జరుగుచున్నాయి. శ్రీ రాజమాత దేవి ఈనెల 15వ తారీకు వరకు ఇక్కడే ఈ గుడి ఆవరణలో ఉంటారని భక్తులు అమ్మవారిని దర్శించుకునే దానికి మంచి అవకాశం ఉంటుందని కావున. అమ్మవారిని దర్శించుకునే వారు వచ్చి దర్శించుకొని ఆమె ఆశీస్సులు పొందగలరని నాగార్జున రెడ్డి అన్నారు.

## నూతన హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
శ్రీకాళహస్తి పట్టణం, దర్గామిట్ట నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి రాయలవారి బిర్యాని రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఈ హోటల్ దిన దిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందాలని, ఈ రెస్టారెంట్ నాణ్యతకు మారుపేరుగా వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, చిరంజీవి, మాస్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్



- ముంబయిలో జరుగుతున్న హెచ్ఐసీఎస్ఏ వేదికగా ఇన్వెస్టర్లకు భరోసానిచ్చిన మంత్రి కందుల దుర్గేష్
- రెండు రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక, తీరప్రాంత పర్యాటక అభివృద్ధికి దిగ్గజ బ్రాండ్లతో మంత్రి కందుల దుర్గేష్ కీలక చర్చలు
- ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇక నెక్స్ట్ లెవల్ కు వెళ్లేలా పదుల సంఖ్యలో కీలక భేటీలు.. క్రియేటివ్ ఎకానమీ హబ్ దిశగా ఏపీని తీర్చిదిద్దేలా మంత్రి దుర్గేష్ అడుగులు
- అమర్ చిత్ర కథ, శ్రేమ్ గ్రూప్ ,అకార్, హయత్ హోటల్స్ కార్పొరేషన్, బ్రిగేడ్ గ్రూప్, లెమన్ ట్రీ హోటల్స్, ది ఒబెరాయ్ గ్రూప్, ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో ఏపీ ప్రతినిధి బృందం ఉన్నత స్థాయి చర్చలు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏపీ టూరిజం అభివృద్ధికి మంత్రి దుర్గేష్ మాస్టర్ ప్లాన్!
- దిగ్విజయంగా ముగిసిన మంత్రి దుర్గేష్ రెండు రోజుల ముంబయి పర్యటన

**ప్రజాభూమి ప్రతినిధి - ముంబయి / అమరావతి**

ఏపీ పర్యాటకంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన రెండు రోజుల ముంబయి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. పర్యటనలో భాగంగా రెండో రోజు ముంబయిలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా (HICSA- 2026)లో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం పాల్గొని పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా కీలక చర్చలు జరిపింది. ఈ పర్యటనలో కీలక ఘట్టంగా ఆలివ్ గ్రూప్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ. 500 కోట్ల పెట్టుబడితో రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 2,000కు పైగా గదులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్రంలోని మిడ్-స్కేల్, ఎక్స్‌పీరియన్షియల్ హాస్పిటాలిటీ రంగానికి కొత్త ఊపునిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణాసియాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ హాస్పిటాలిటీ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ విధానాలను, మౌలిక సదుపాయాల కల్పనను, ఎక్స్‌పీరియన్షియల్ టూరిజం, MICE (సమావేశాలు, ప్రోత్సాహకాలు, సదస్సులు మరియు ప్రదర్శనలు),ఎకోసిస్టమ్,అడ్వెంచర్ టూరిజం, ఆధ్యాత్మిక, తీర ప్రాంత పర్యాటకం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” విధానంలో భాగంగా నిర్ణీత గడువులోగా అన్ని అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. హెచ్ఐసీఎస్ఏ 2026లో ఏపీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రియేటివ్ ఎకానమీ హబ్‌గా మార్చడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత వచ్చిందన్న విషయాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్ అంతా పర్యాటక రంగమే అని బలంగా విశ్వసించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, కేంద్ర సహకారంతో టూరిజాన్ని రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలక ‘గ్రోత్ ఇంజిన్’గా మారుస్తుందని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఏపీలో అపారమైన సృజనాత్మక శక్తి ఉందని, సినిమా పరిశ్రమ విస్తరణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఘనమైన సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉందని గుర్తు చేస్తూ.. థియేటర్ ఆర్ట్స్, పద్యనాటకాలు, జానపద కళలు వంటి సాంస్కృతిక వారసత్వంతో పాటు రాష్ట్రంలోని సుందరమైన సముద్ర తీరాలు, కోటలు పర్యాటకులను కట్టిపడేస్తాయని అన్నారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి భారతీయ గ్రాండ్ కేనియన్‌గా గుర్తింపు పొందిన గండికోట వరకు రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం ఒక ప్రత్యేకతను కలిగి ఉందని, వీటిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ క్రియేటివ్ ఎకానమీ విభాగపు లీడ్ సత్య ప్రభ, సీనియర్ కన్సల్టెంట్ సాహితీ దివి పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ ప్రారంబించిన టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**

మండలం పరిధిలో కృష్ణవరం పంచాయతీ భూపతిరావుపేట గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు కేవలం వినోదానికే కాకుండా, శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో కీలకమని , క్రీడలు మెదడు చురుకుదనాన్ని పెంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను మెరుగుపరుస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు దానే రాజు , మడకం ముద్దరాజు , సోయం కామేష్ , మడకం బాబు, సోయం ధర్మరాజు, ఉయిక లక్ష్మణరావు , మరియు మడకం రాజు పాల్గొన్నారు.

## జనన గణనపై పుర్తి అవగాహన కలిగి ఉండాలి

- మూడు రోజులపాటు జనన గణనపై శిక్షణ
- కాజులూరు శిక్షణ కార్యక్రమంలో తహశీల్దార్ ఠాగూర్



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

త్వరలో చేపట్టనున్న జననగణనపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కాజులూరు తహసిల్దార్ జి ఆర్ ఠాగూర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాజులూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరం నందు మూడు రోజులపాటు జరగనున్న జనన గణన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాగూర్ మాట్లాడుతూ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు 2027 జనన గణన చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు . ఈ సందర్భంగా శిక్షణకు ఎన్యూమరేటర్ లు, సూపర్ వైజర్ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం నందు ఛార్జ్ ఆఫీసర్ గా తహసీల్దార్ , అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో,, ఏ ఎస్ ఓ, డిప్యూటీ తహసీల్దార్ హాజరై ఉదయం 9.గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తహసీల్దారు ఠాగూర్ పేర్కొన్నారు.

## ఏలూరులో ఐయామ్ హ్యాండ్సమ్ సినిమా పాట, పోస్టర్ విడుదల




**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**

సుహాన్వీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రవీణ్ రామరాజు సమర్పణలో తెరకెక్కిన ఐ యాం హ్యాండ్ సం అనే చిత్రం పాట ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎస్ ఎం ఆర్ పెదబాబు, హీరో దుర్గా దేవ్ నాయుడు చిత్ర నటీనటులతో కలిసి విడుదల చేశారు. ఏలూరు నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు పోస్టర్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరు నగరానికి చెందిన చిన్న మార్కండేయులు కుమారుడు దుర్గా దేవ్ నాయుడు డైరెక్టర్‌గా, హీరోగా చేసిన ఈ చిత్రం విజయం సాధించాలని ఆకాంక్షించారు. గతంలో తీసిన ఐపిఎస్ చిత్రం విజయవంతం అయ్యిందని, ఇప్పుడు ఐయాం హ్యాండ్ సం సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య అన్నారు.౦

## దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- అంబేద్కర్ మనవడు యశ్వంతరావు అంబేద్కర్ పిలుపు
- ఏ వేమవరప్పాడులో ఘనంగా అంబేద్కర్ శిలా విగ్రహావిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

ఆధునిక భారతదేశ రూపకర్త నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని డాక్టర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదని అంబేద్కర్ అందరివాడు అని ఆయన ఆలోచన విధానం నేడు దేశాన్ని నడిపిస్తుందని బాబా సాహెబ్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందు కెళ్లాలని డాక్టర్ అంబేద్కర్ మనవడు (నాలుగవ తరం) యశ్వంతరావు అంబే ద్కర్ పిలుపునిచ్చారు గురువారం అమలాపురం రూరల్ ఏ వేమవరప్పాడులో డాక్టర్ అంబేద్కర్ శిలా విగ్రహావిష్కరణ, నూట ముప్పై ఐదవ జయంతి మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యశ్వంతరావు అంబేద్కర్ నూతనంగా నిర్మించిన సింహాసనం మీద కూర్చున్న డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిం చారు అనంతరం భారత రిపబ్లిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి డిబిలోక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో యశ్వంతరావు అంబేద్కర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకు పోతూ ఆయన ఆశయాల కోసం పాటుపడుతూ మరో నాగపూర్‌గా పేరు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వేలాది అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయనపై ఎనలేని అభిమానాలు చూపిస్తున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జై భీమ్ నినాదాలు చేసి సభికులను ఆకట్టు కున్నారు నేటి పాలకులు డాక్టర్ అంబేద్కర్ రచించి నటువంటి అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని రాజ్యాం గంలో పొందుపరిచిన హక్కులను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని మంటల్లో కలిపిన మనువాదాన్ని మరల అమలు చేసే దిశగా పాలకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కులాలు మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతు న్నారని దీనికి వ్యతిరేకంగా అంబేద్కర్ వాదులు ప్రజాస్వామిక వాదులు అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించా లని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని త్యాగం చేసి ఈ దేశంలో పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని అంబేద్కర్ విగ్రహాలు నిర్మించడమే కాకుండా ఆయన ఆశయాల బాటలో నడవడం ఆ మహోన్న తుడికి నిజమైన నివాళి అని అన్నారు,

## గర్భిణీ స్త్రీలు. టీబీ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు సహకారంతో 15 మంది టీబీ మందులు వాడు వారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈఅలాగే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 35 మంది గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పోషకాహారం కిట్లు అందిస్తున్నామని రోటరీ అధ్యక్షులు రామకృష్ణ ఆనందరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలని అలాగే గర్భిణీ స్త్రీలు అదనపు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ నందు పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు చేసి సలహాలు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ మాట్లాడుచూ గర్భిణీ స్త్రీలు వారు తీసుకునే హారంతో పాటు అంగన్వాడి సెంటర్లో ఇస్తున్న అదనపు పోషకాహారం తీసుకోనుట వలన రక్తహీనత నుండి రక్షింపబడి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు. రోటరీ కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాస్ రావు.ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవేణి. సుధ. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు.ఫార్మసిస్ట్ పీవీ స్వామి. ఎస్ టి ఎస్ కే. సత్తిబాబు. సూపర్వైజర్ జి ఉదయ చందర్. ఎస్.కె అమలేశ్వర రావు. బి లక్ష్మీనారాయణ. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. ఎల్ టి లు రమణ. సిహెచ్ ప్రసాద్ లు. ఏఎన్ఎంలు. అంగన్వాడి కార్యకర్తలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ, కాజ పడమర గ్రామాల్లో గురువారం ప్రభుత్వ రాజ్యముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను టిడిపి నాయకులు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చించినాడ సొసైటీ అధ్యక్షులు రుద్దరాజు సత్యనారాయణ రాజు, ఎలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరి కిషోర్, సిరగాలపల్లి సొసైటీ అధ్యక్షులు చిలుకూరి బాలాజీ, ఎంపీపీ ధనలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, ఆరిమిల్లి రామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో ఐదవ షెడ్యూల్ చట్టాలు అమలకు నోచుకోవటం లేదు



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

మండలంలోని రేఖపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ విఆర్ పురం మండలంలో భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన ప్రత్యేక ఐదవ షెడ్యూల్ చట్టాలు అమలకు నోచుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు, మండల కేంద్రంలో నాన్ ట్రైబల్ విచ్చలవిడిగా ఆర్ అండ్ బి స్థలాలు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి వ్యాపార దుకాణాలు వేసుకుంటే అటువంటి అక్రమ , చట్ట విరుద్ధ వ్యాపార సముదాయాలకు పంచాయతీ డిపార్ట్మెంట్ వారు ఇంటి పన్నులు ఇవ్వడం, పంచాయతీ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కరెంటు మీటర్లకు ఎన్ఓసీలు జారీ చేయడం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో విఆర్ పురం మండల పరిధిలో అక్రమ కట్టడాలు తొలగించాలని, ఇప్పటివరకు ఎన్ని అక్రమ కట్టడాలు గుర్తించి ఉన్నారు సమాచారం ఇవ్వాలని ఆర్.టి.ఐ చట్టం ప్రకారం ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అక్రమ కట్టడాలు జాబితా ఇవ్వకుండా ఎమ్మార్వో కార్యాలయం నుండి నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలకు అండగా ఉంటూ నేటికీ సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే విఆర్ పురం తాసిల్దార్ కార్యాలయం నుండి అక్రమ కట్టడాల నాన్ ట్రైబల్స్ జాబితా బయటికి ఇవ్వటం లేదని ఆపిల్ చేసినా కూడా చింతూరు సబ్ కలెక్టర్ ఆ సమాచారాన్ని ఇప్పించలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. చింతూరు సబ్ కలెక్టర్, వి ఆర్ పురం తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ పై రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రేఖపల్లి, విఆర్ పురం కేంద్రంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న అక్రమ వ్యాపార సముదాయాలను నాన్ ట్రైబల్స్ నివాస గృహాలను తక్షణమే తొలగించాలని 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, చట్టాన్ని నీరుగారుస్తున్న విఆర్ పురం రెవిన్యూ మరియు పంచాయతీ అధికారులపై అధికార దుర్వినియోగం కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఉన్నత అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు కూర చిట్టి బాబు సోడే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిగూడెం సర్పంచ్ తండ్రి మరణం.. పరామర్శించిన టీడీపీ నేతలు



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

నెల్లూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని అమ్మవారిగూడెం గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు తండ్రి గురువారం ఉదయం స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలు గుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గురువారం అక్కడికి చేరుకుని మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ జలసూత్రం కొండలరావు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అంత్యక్రియల్లో పాల్గొని మృతుడికి ఘన నివాళులు అర్పించిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో పాటు చిట్టినేని శివరామ కృష్ణ, మడుపల్లి గోపాలకృష్ణ, పాతూరి రవి, జలసూత్రం నరసింహమూర్తి, కాజా రమేష్, , కుప్పల నాగరాజు, జలసూత్రం మహాలక్ష్మ య్య, కొండ మంగయ్య, మణిమాల అంక బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాలివాహన సంఘం ఆత్మీయ సమావేశం

ఏలూరు జిల్లా అధ్యక్షుడుగా వల్లూరి శ్రీనివాసరావు (దత్తుడు) ఏకగ్రీవం



**ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు**

ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశం పెదపాడు మండలం ఏపూరు గ్రామంలో గల విజయ్ కృష్ణ పారామెడికల్ కాలేజీ నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లాకు సంబంధించిన అధ్యక్ష గౌరవ అధ్యక్ష సభ్యులను రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏలూరు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులుగా మండలంలోని గోగుంట గ్రామానికి చెందిన వల్లూరి శ్రీనివాసరావు (దత్తుడు) నీ అధికారికంగా రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకుంది. గౌరవ అధ్యక్షుడుగా వీరారపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వీరారపు పూర్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వల్లూరు శ్రీనివాసరావు (దత్తుడు) మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గ్రామాల వారీగా శాలివాహన సంఘాలు బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. జిల్లాలో శాలివాహనుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలలో నిర్వహించడానికి రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గం సమన్వయంగా పనిచేయడానికి తన పూర్తి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇండ్ల గణనకు సన్నద్ధం... ఎన్యుమరేటర్లకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

భారతదేశ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేటర్లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండల చార్జి అధికారి, ఎమ్మార్వో పి.ఎన్.వి. ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఎన్యుమరేటర్ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. మొదటి విడతలో భాగంగా ఏప్రిల్ 9, 10, 11 తేదీల్లో మొత్తం 46 మంది ఎన్యుమరేటర్లు శిక్షణ పొందుతున్నారు. వీరికి ఫీల్డ్ ట్రైనర్లుగా కె. అజరయ్య, ఆర్. సాంబశివరావు మార్గదర్శకత్వం అందిస్తున్నారు. అనంతరం రెండో విడతలో ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో 40 మందికి శిక్షణ ఇవ్వనుండగా, చివరి విడతగా ఏప్రిల్ 20, 21, 22 తేదీల్లో మరో 40 మందికి, అందులో 17 మంది సూపర్వైజర్లతో కలిపి శిక్షణ నిర్వహించనున్నారు. మొత్తం 126 మంది సిబ్బందికి ఈ శిక్షణ అందించబడుతుంది. శిక్షణ పూర్తిచేసుకున్న ఎన్యుమరేటర్లు మే 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం, మండల విద్యాశాఖ అధికారి-2 ఆనంద్ బాబు, మండల గణాంకాధికారి తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి



## ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలి

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్.కె. హబీబ్ భాషా




**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**

ఐఏడీపీ హాలులో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన శిక్షణలో సుమారు 120 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని, బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా సహజ ఇన్‌పుట్‌లు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా నవధాన్యాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలని, రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, కేడరు సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది

**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం**



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులు అవుతున్న ప్రజలకు కూటమి ప్రభుత్వం తోనే న్యా యం జరుగుతుందని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వి ఆర్ పురం.మండల నిర్వాసి తుల. పక్షాన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి ని కలిసి రామవరం 104. వి ఆర్ పురం. బీసీ కాలనీ 209. ఇళ్లను పేపరు నోటిఫికేషన్ ఇవ్వాలని వినతి పత్రాన్ని అందించారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి పరిశీలించి వెంటనే పేపర్ నోటిఫికేషన్ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు. బీరకా. సూర్య ప్రకాష్ రావు. బూత్ కన్వీనర్. శీలం కృష్ణ. టిడిపి ఎమ్మార్పీఎస్ నాయకులు బింగి విష్ణు, కృపారావు, బొడ్డు శంకర్, కోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ హెచ్ ఎం ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### – ఏ పి పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ డిమాండ్




**ప్రజా భూమి ప్రతినిధి–నారాయణవనం**

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (పి ఎస్ హెచ్ ఎం) ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఏ పి పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు జి.మురళి డిమాండ్ చేశారు.నారాయణవరం మండలం కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి కోదండ నాయుడుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్ లుగా బదిలీ చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ బదిలీల్లో పి ఎస్ హెచ్ఎం లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న పి ఎస్ హెచ్ ఎం లకు ప్రత్యేక డైస్ కోడ్ ఇవ్వాలని కోరారు.పిఎస్ హెచ్ఎం లకు జాబ్ చార్ట్ ప్రకటించాలని కోరారు.2010 సంవత్సరం ముందు ఉపాధ్యాయులుగా చేరిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.టి ఐ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.మండల విద్యా శాఖ పరిధిలోసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వినతిచేశారు. అనంతరం ఏపీ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ క్యాలెండర్ ను నారాయణవరం మండల విద్యాశాఖాధికారి కోదండ నాయుడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పి ఎస్ హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### – ప్రిన్సిపాల్. దక్షిణా మూర్తి

**ప్రజాభూమి ప్రతినిధి–వేముల**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్.దక్షిణా మూర్తి తెలిపారు. గురువారం స్థానిక వేముల పంచాయతీ పరిధిలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఇంటింటికి కళాశాల అధ్యాపక బృందం వెళ్లి అడ్మిషన్ల సమాచారాన్ని అందించింది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రచారం నిర్వహించబడిందని తెలిపారు. కళా శాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మస్తానయ్య, సుబ్బారాయుడు, బాలయ్య, భాస్కర్, అంజాద్ అలీ, జగన్, సతీష్ రెడ్డి, పుల్లయ్య, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

### – పీఎంఎస్ఎంఏ కార్యక్రమం నిర్వహణ

**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జగన్ మోహన్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సురక్షిత ప్రసూతి సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి నెల తొమ్మిదో తేదీన నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొత్తం పదిహేను మంది గర్భిణీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు గర్భిణీల రక్తపోటు, రక్తహీనత స్థాయి, బరువు తదితర ముఖ్య పరీక్షలు నిర్వహించి గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం అవసరం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అదనంగా అవసరమైన వారికి మందులు అందజేసి తల్లి శిశు ఆరోగ్యాన్ని కాపాడే విధంగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం కలుగుతుందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ర్యాలిలో నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్ రోడ్లు నిర్మాణం

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ.
- రోడ్డు వేశారు, తడపడం మరిచారు.

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.**







గత ప్రభుత్వంలో రోడ్లు సరిగా లేక రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధే లక్ష్యంగా పల్లె నుండి పట్టణం వరకు రోడ్ల నిర్మాణం చేపట్టింది. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తుండగా, ఆ అభివృద్ధి పనుల నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో మేజర్ పంచాయతీగా ఉన్న ర్యాలి గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణం వివాదాస్పదంగా మారింది. కూటమి పార్టీ నాయకులకు అప్పగించిన నిర్మాణ బాధ్యతలు, వారి అనుభవలేమి లేదా లాభాపేక్ష కారణంగా ప్రమాణాలకు విరుద్ధంగా పనులు సాగుతున్నాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సాధారణంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ముందుగా బేస్‌ను సరిచేసి, సబ్‌గ్రేడ్ వేసి, రోలర్‌తో బలంగా కంపాక్షన్ చేయాలి. బురద మట్టిని పూర్తిగా తొలగించాలి. కానీ ఇక్కడ మాత్రం ఈ కీలక దశలను పూర్తిగా విస్మరించి మట్టిపై సబ్‌గ్రేడ్ వేసి నేరుగా రోడ్డు వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేకపోవడం వల్ల భవిష్యత్తులో రోడ్డు పగుళ్లు రావడం ఖాయం అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నియమించిన ఇంజనీర్లు లేదా టెక్నికల్ సిబ్బంది పర్యవేక్షణ లేకుండా పనులు జరగడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారులు కాసుల కోసం కళ్ళు మూసుకున్నారా? లేక నిర్మాణ దారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా సిమెంట్ రోడ్డు నిర్మాణంలో అత్యంత కీలకమైన క్యూరింగ్ ప్రక్రియను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం రోజుకు మూడు పూటల చొప్పున కనీసం 14 రోజుల పాటు నీరు పోయాలి. కానీ ఇక్కడ కనీసం ఒక పూట కూడా తడప లేదని స్థానికులు వాపోతున్నారు. ఇది రోడ్డు త్వరగా పాడవడానికి, పగుళ్లు ఏర్పడడానికి ప్రధాన కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రజల డబ్బుతో చేసే పనుల్లో ఇంత నిర్లక్ష్యం ఎందుకు?" అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పనుల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ పనులు భవిష్యత్తులో ప్రజలకు మేలు కాకుండా భారం అవుతాయని హెచ్చరిస్తున్నారు.

# త్రాగునీరు -సాగునీరుపై నిర్లక్ష్యం వద్దు

- గ్రామాల్లో కమిటీలో ద్వారా నీటి లభ్యతను గుర్తించండి.
- పశువులకు నిరుఅందేలా చెరువులు నింపే చర్యలు చేపట్టాలి
- మండల స్థాయి అధికారుల సమావేశంలో ఎంపీడీవో రాంబాబు.






**ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు**

కాజులూరు మండలంలో త్రాగునీరు –సాగునీరుపై నిర్లక్ష్యం వహించవద్దని కాజులూ రు ఎంపీడీవో జె. రాంబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో త్రాగునీరు – సాగునీరు.ప్రాముఖ్యతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతీ గ్రామంలోని నీటిలభ్యత ప్రదేశాలను గుర్తించి ప్రజలకు త్రాగునీరు కొదువ లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు . అలాగే గ్రామాల్లో చెరువులను నింపుకొని పశువులకు నీటిని అందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని ఈసందర్భంగా ఆదేశించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి.ఓ ముద్రగడ చంటి,, ఆర్. డబ్ల్యు.యస్ జె.ఈ రూప, ఎం జి ఆర్ ఈజీఎస్ ఎపిఒ , జె.ఈ , పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదిలంగా పదవీకాలం ముగిసింది:- సర్పంచ్ మంజుల



**ప్రజాభూమి ప్రతినిధి–రేణిగుంట.**

రేణిగుంట అధికారుల సహకారంతో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల సమిష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగానని గుత్తి వారి పల్లి సర్పంచ్ మంజుల అన్నారు.రేణిగుంట మండలం గుత్తి వారి పల్లె గ్రామ సర్పంచ్ గా ఐదేళ్ల క్రితం బాధ్యతుల స్వీకరించారు. ఆమె పదవి కాలం ఐదేళ్లు పూర్తి కావడంతో గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మంజుల, ఉప సర్పంచ్ శ్రీహరి, వార్డు సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం గ్రామ పెద్దలు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను శాలువాలు కపి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయడం, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో సర్పంచ్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. వార్డు సభ్యులు గ్రామ ప్రజల సహకారంతోనే ఈ ఐదేళ్లలో అభివృద్ధి సాధ్యమైందని సర్పంచ్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

# జిల్లాలో జరుగుతున్న మరమ్మత్తు పనుల వివరాలు తెలియపరచండి

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.**



'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపట్టవలసిన మరమ్మత్తులు, పూడికతీత, తదితర పనులు కాల్వలు, చెరువుల వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంపై ఇరిగేషన్ శాఖాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంతో 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం నాటికి నీటి వనరులన్నింటినీ పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో సిద్ధం చేయాలన్నారు. అందుకు అవసరమైన సమాచారాన్ని అందించాలని, జిల్లాలో నీటి వనరులు ఎన్ని ఉన్నాయి , వాటిని పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో నీటిని నింపేందుకు తీసుకోవలసిన చర్యలపై గ్రామాల వారీగా నివేదిక అందించాలన్నారు. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, తూడు తొలగింపు, పూడికతీత, ఆక్రమణల తొలగింపు, చెరువు, కాలవల గట్లు పటిష్టం, తదితర పనులకు అవసరమైన నిధుల వివరాలతో ప్రాథమిక ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలు రూపొందించడంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇర్రిగేషన్ శాఖ రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్. సతీష్ కుమార్, ఇరిగేషన్ శాఖ ఏలూరు ఎస్ఈ దేవప్రకాష్, భూగర్భ జల శాఖాధికారి కోదండరావు, ఇరిగేషన్ శాఖ డీఈ లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

- నగర పాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- త్వరలోనే నగరాభివృద్ధిపై సీఎంతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ
- సీఎం దృష్టికి నగర సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామని వెల్లడి

**ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ**



విజయవాడ నగరంలో అభివృద్ధి పనులను పూర్తిచేసేలా అధికారులు దృష్టిసారించాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పై అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై నగర అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో నిలిచిన స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇప్పటికే రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ శివనాథ్ తెలిపారు. అదే క్రమంలో ప్రజలకు ఇబ్బంది , భారాలు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుదలపై ఎంపీ, అధికారులు సమీక్ష నిర్వహించారు. నగరంలో నగర పాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరులు, కాంప్లెక్స్‌ల ద్వారా వచ్చే ఆదాయం, ఇంకా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్న వాటిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నగరపాలక సంస్థ సమన్వయంతో నగరంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించారు. వాంబే కాలనీ , మధురానగర్ వద్ద రైల్వే వంతెనల నిర్మాణ పరమైన విషయాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలను ఎంపీ చేశారు. నగరంలోని కాల్వల బ్యూటిఫికేషన్‌పై ఎంపీ చిన్ని అధికారులతో చర్చించి ఏ విధంగా కాల్వల బ్యూటిఫికేషన్ చేయాలనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అతి త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ చిన్ని ఆ సమావేశం నాటికి నగర సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిపై ఇప్పటికే సిద్ధంచేసిన డీపీఆర్ లోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ....ఇటీవలే నగర పాలక సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయన్నారు. ఆ క్రమంలో నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రలతో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ నగరానికి కావాల్సిన అవసరాలు మరియు చేపట్టాల్సిన పనుల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి అడ్డంకులుగా ఉన్న సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, గోపాలకృష్ణ, ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో శాంతి చర్చలు అసమంజసం : ఇరాన్ రాయబారి



**టెహ్రాన్ :** ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో శాంతి చర్చలు 'అసమంజసం' అని ఇరాన్ పేర్కొంది. లెబనాన్‌పై బుధవారం ఇజ్రాయిల్ అత్యంత తీవ్రంగా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 245 మంది మరణించారు. ఇరాన్ ప్రతీకార హెచ్చరిక జారీ చేస్తూ.. అమెరికాతో శాశ్వత శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలను కొనసాగించడం అవివేకమవుతాయని ఇరాన్ ప్రధాన రాయబారి, పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగర్ ఖాలిబాఫ్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న హిజ్బుల్లాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేసి ఇప్పటికే కాల్పుల విరమణ ఒప్పందంలోని పలు షరతులను ఉల్లంఘించిందని ఖాలిబాఫ్ పేర్కొన్నారు. ఇరాన్ అణు లక్ష్యాలను వదులుకోవాలని అమెరికా షరతులు విధించి ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ద్వైపాక్షిక కాల్పుల విరమణ లేదా చర్చలు అసమంజసం అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందంలోని నిబంధనల ప్రకారం యురేనియం నిల్వలను కొనసాగించడానికి తమకు అనుమతి ఉందని ఆయన పేర్కొన్నారు.